Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 104 పేజీలు 8 వెల : 5 మంగళవారం 14 అక్టోబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో

మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489



## సంక్షేమహాస్టళ్లకు సత్వర చికిత్స

హాస్టల్ వ్యవస్థలో అకౌంటబిలిటీ రావాలి

విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫేస్ రికగ్నేషన్

టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు అందించే భోజనంపై క్వాలిటీ చెక్

సంక్షేమహాస్టళ్ల పనితీరుపై అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష



# అమరావతి రైతుల త్యాగాలు ఎప్పటికీ మరువను

అమరావతి: రాజధాని అమరావతి ప్రాంత రైతుల త్యాగాలను ఎప్పటికీ మరువనని సీఎం చంద్రబాబు అన్నారు. రైతుల అవస్థలు చూశానని.. రోడ్డెక్కి ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. రాజధాని ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అమరావతిలో సీఆర్డీఏ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడారు. 'ఇవాళ చాలా ఆనందంగా ఉంది. మొదటిగా సీఆర్డీఏ భవనం ప్రారంభమైంది. తొలిసారి ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చిన చరిత్ర అమరావతి రైతులది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు వస్తాయి. రాష్ట్ర విభజన జరిగినప్పుడు రాజధాని కూడా లేని పరిస్థితి. రాజధాని ఎక్కడో చెప్పకుండా అప్పటి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చేసింది. రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడేలా.. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నిర్మించాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నాం. విజయవాడ-గుంటూరు మధ్యలో రాజధాని ఉంటే బాగుంటుందని నిర్ణయించాం. అప్పటికే ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ తయారు చేశాం. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. ప్రపంచ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో భూసమీకరణ జరిగింది ఒక్క అమరావతిలోనే. గతంలో హైటెక్ సిటీ నిర్మించినప్పుడు నా విజన్ చెబితే అవహేళన చేశారు. హైదరాబాద్‌లో 5 వేల ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మించాం. ఎయిర్‌పోర్టుకు భూమి ఇవ్వాలని ఆనాడు కోరితే రైతులు వెంటనే ఇచ్చారు. అక్కడ భూములు కొన్నవారు బ్రహ్మాండంగా బాగుపడ్డారు"అని చంద్రబాబు అన్నారు.ఆ ముగ్గురికి రాజధాని

రైతు సమస్యల పరిష్కార బాధ్యతరాజధాని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ముగ్గురికి చంద్రబాబు బాధ్యతలు అప్పగించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏ సమస్య ఉన్నా ఈ ముగ్గురు నేతలతో చెప్పి పరిష్కరించుకోవాలని సూచించారు.



## ప్రధాని మోడీతో చంద్రబాబు భేటీ

### ఎపి పర్యటనకు ప్రత్యేకంగా ఆహ్వానం

న్యూఢిల్లీ: ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. 45 నిమిషాల పాటు ఈ భేటీ జరిగింది. వివిధ అంశాలపై చర్చించారు. సీఎం వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. కర్నూలులో ఈ నెల 16న 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' కార్యక్రమానికి, విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు ప్రధానిని చంద్రబాబు ఆహ్వానించారు. ప్రజాసేవలో 25 ఏళ్లు గడిచిన సందర్భంగా ప్రధానికి అభినందనలు తెలిపారు. జీఎస్టీ సంస్కరణలపై ఏపీ తరఫున ప్రధానికి కృతజ్ఞతలు చెప్పినట్లు భేటీ అనంతరం చంద్రబాబు చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే 16న సిఎం శ్రీశైలం పర్యటన ఖరారు అయ్యింది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

## నకిలీ మద్యం సూత్రధారి జోగి రమేశ్

ఆయన కనుసన్నల్లోనే మద్యం తయారీ

తంబళ్లపల్లిలో మద్యంతో బాబుపై బురదజల్లే యత్నం

తనను ఆస్ట్రేలియాకు పంపి ..లీకులిచ్చిన జోగి

నిందితుడు జనార్ధన్ రావు సంచలన వీడియో విడుదల



2లో..

## అద్భుతంగా మేడారం అభివృద్ధి

గడువు లోగా పనులు పూర్తి చేయాల్సిందే

మంత్రి సీతక్కతో కలిసి మేడారం పనులపై సమీక్ష

70 కోట్ల కాంట్రాక్ట్ కోసం కక్కుర్తి పడే మనిషిని కాదు

మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి వ్యాఖ్య



2లో..



2లో..

## జూబ్లీహిల్‌లో కాంగ్రెస్ గుర్తుతో మజ్లిస్ పోటీ

బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరును ప్రజలు గుర్తించారు

బిజెపికే గెలుపు అవకాశాల ఉన్నాయి

నేడు అభ్యర్థిని ప్రకటిస్తామన్న రామచంద్రరావు



2లో..

## పోలీస్ శాఖను మూసేయడం మంచిది

ఆదేశాలు ఇచ్చినా అమలు చేయకపోతే ఎలా

పరకామణి విచారణ సందర్భంగా హైకోర్టు ఆగ్రహం



2లో..

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అక్రమాలు

ఓటర్లను భయపెడుతున్న అధికార కాంగ్రెస్

ఎన్నికల సంఘానికి కెటిఆర్ ఫిర్యాదు





2లో..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

21 వరకు నామినేషన్ల స్వీకరణ

22న నామినేషన్ల పరిశీలన

24న నామినేషన్ల ఉపసంహరణ గడువు

పోలింగ్ నవంబర్ 11న నిర్వహిస్తారు. అలాగే ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరిపి అదేరోజు ఫలితం ప్రకటిస్తారు.

## అత్యంత అవినీతి రాష్ట్రంగా తెలంగాణ



2లో..

ఏపని చేయాలన్నా పర్సెంటీజీలు వసూళ్లు

కాంగ్రెస్ రాకతో అభివృద్ధి వెనక్కి

ఉప ఎన్నికలో జూబ్లీహిల్స్ సురుకు తగలాలి

పార్టీ కార్యకర్తల భేటీలో హరీష్ రావు

హైడ్రా పేరుతో పేదల ఇళ్లే కూలుస్తున్నారు.. పెద్దలవి కూల్చడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీలు ఇచ్చిందని.. 700 రోజులు దాటినా వాటిని అమలు చేయడం లేదని.. అందుకే అందుకే రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సురుకు తగలాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్‌రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చాలా ముఖ్యమైన ఎన్నిక అని..యావత్ తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారన్నారు.



2లో..

## యుద్ధవిరమణ వేళ ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన

పార్లమెంటులో ప్రసంగం..స్వాగగించిన ఎంపిలు

ప్రధాని నెతన్యాహుకు ట్రంప్ అభినందనలు

అమెరికా అండ ఎల్లవేళలా ఉంటుందని హామీ

## అద్భుతంగా మేడారం అభివృద్ధి

ములుగు: మేడారం అభివృద్ధికి రూ.212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని సూచించారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటాం. కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ.101 కోట్లు కేటాయించామన్నారు. ఎంత ఖర్చయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు. మేడారం అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. మేడారం గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రత, రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునీకరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు మంత్రి. 90 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అన్నారు. రాతి కట్టడాలకు కావల్సిన గ్రానైట్ పొరుగు రాష్ట్రాల నుండి తెప్పిస్తున్నట్లు చెప్పారు. శాశ్వత ప్రతిపాదకన పనులు చేస్తున్నామని అన్నారు.ఆదివాసీల ఆచార సంప్రదాయాలకు విఘాతం కలుగకుండా నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. గత జాతరకు కోటిమంది భక్తులు హాజరయ్యారని.. ఈసారి భక్తుల సంఖ్య డబుల్ అవుతుందని అంచనాలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇక ఇటీవల తనపై వచ్చిన విమర్శలపై కూడా మంత్రి పొంగులేటి స్పందించారు. నేను ఏంటో అందరికీ తెలుసు. రూ.70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయపడే అవసరం లేదు. నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మబుద్ధి కావడం లేదు. నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది. సీతక్క, సురేఖ ఇద్దరూ సమ్మక్క-సారక్కలాగ పనిచేస్తున్నారని పొంగులేటి అన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనపై మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు చేశారని అనుకోవటం లేదని అన్నారు. తనపై ఫిర్యాదు చేయటానికి ఏముంటుందని అన్నారు. రూ.70 కోట్ల కాంట్రాక్ట్ కోసం తాపత్రయ పడే అంత అవసరం తనకు లేదన్నారు. అయితే తన శాఖలో, వరంగల్ జిల్లా రాజకీయాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెత్తనం చేస్తున్నారని, ఆయన జోక్యం మితిమీరుతోందని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి శనివారం కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని మంత్రి పీఆర్ఓ మీడియాకు ఒక ప్రకటనలో తెలిపిన విషయం తెలిసిందే.

# అత్యంత అవినీతి రాష్ట్రంగా తెలంగాణ



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను అత్యంత అవినీతి రాష్ట్రంగా మార్చేశారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు విమర్శించారు. ఏ పని జరగాలన్నా కాంగ్రెస్ నేతలు కమిషన్లు అడుగుతున్నారని ఆరోపించారు. రహమత్‌నగర్‌లో పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే ఆరు గ్యారంటీలు అమలవుతాయి. మా హయాంలో పేదల కోసం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశాం. అక్కడ పనిచేసే వైద్యులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదు. ఔషధాలు కూడా ఉండటం లేదు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లే కూలుస్తున్నారు.. పెద్దలవి కూల్చడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీలు ఇచ్చిందని.. 700 రోజులు దాటినా వాటిని అమలు చేయడం లేదని.. అందుకే అందుకే రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సురుకు తగలాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్‌రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చాలా ముఖ్యమైన ఎన్నిక అని..యావత్ తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడితే రేవంత్ రెడ్డికి కనువిప్పు కలుగుతుందని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారన్నారు. లేకుంటే ఆరు గ్యారెంటీలు ఎగ్గొట్టినా, హామీలు అమలు చేయకపోయినా, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చినా నాకే ఓటు వేశారని రేవంత్ అంటాడని చెప్పారు. ఉద్యోగాలు రావాలన్నా.. పింఛన్లు రావాలన్నా, పథకాలు అమలు కావాలన్నా, హైడ్రా ఆగాలన్నా బీఆర్ఎస్ పార్టీ గెలవాలి, మాగంటి సునీతా గెలవాలన్నారు. రెండేళ్లలో రేవంతు రెడ్డి రాష్ట్రాన్ని అవినీతిమయంగా చేసిండని.. కేసీఆర్ ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దితే, అత్యంత అవినీతి రాష్ట్రంగా తయారు చేసిండని మండిపడ్డారు. బిల్డింగ్ పర్మిషన్‌కు స్క్వేర్ ఫీట్‌కు రూ.75, ఫైనాన్స్ బిల్లు క్లియర్ కావాలంటే 12శాతం కమిషన్ ఇవ్వాలట అంటూ ఆరోపించారు. ఇళ్లు జాగ, భూముల సమస్యలు పరిష్కారం కావాలంటే 40 శాతం భూములు రాసివ్వాలట.. మొత్తం పర్సెంటేజీలు డిసైడ్ చేసిండని ధ్వజమెత్తారు. ఒకప్పుడు తెలంగాణ అంటే పెట్టుబడులకు స్వర్గధామమని.. తెలంగాణ ఏ పథకం ప్రారంభిస్తే దేశం మొత్తం ఆ పథకం ప్రారంభించేదని.. తెలంగాణ అనుసరిస్తే, దేశం ఆచరించేదన్నారు. ఒక రాష్ట్రం ఎట్ల ఉండాలో కేసీఆర్ తయారు చేస్తే, రాష్ట్రం, సీఎం ఎట్ల ఉండగూడదో రేవంతు తయారు చేసిండని విమర్శించారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. గాంధీ టోపీలు పెట్టి ప్రజలను మోసం చేశారని.. కేసీఆర్ 350 బస్తీ దవాఖానలు ప్రారంభించారని.. ఉచితంగా పరీక్షలు చేసే విధంగా దయాగ్నోస్టిక్స్ సెంటర్లు ప్రారంభిస్తే రేవంత్ ప్రభుత్వం బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టించిందని.. ఆరు నెలలుగా బస్తీ దవాఖానల వైద్య సిబ్బంది జీతాలు చెల్లించడం లేదు, మందులు లేవన్నారు. వాళ్లకు జీతాలు ఇవ్వకుండా మీకు వైద్య సేవలు అందకుండా రేవంత్ రెడ్డి చేస్తున్నాడని ధ్వజమెత్తారు. బస్తీ దవాఖానలు చూస్తే కేసీఆర్ గుర్తుకు వస్తారు, కాబట్టి బస్తీ దవాఖానల ఉనికి లేకుండా చేస్తున్నడని.. నీళ్ల బిల్లులు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నపుడు 20వేల లీటర్ల వరకు బిల్లులు లేవని.. రేవంతు వచ్చిండు బిల్లులు వసూలు చేస్తున్నారన్నారు. జూబ్లీహిల్స్‌లో గెలుపు మాగంటి సునీతమ్మ గెలుపు మాత్రమే కాదని.. తెలంగాణ ప్రజల గెలుపు అని తెలిపారు. హైడ్రా పెట్టి పెద్దోళ్ల ఇండ్లు కూల్చుతలేదు గానీ, పేదోళ్ల ఇండ్లు కూల్చుతున్నడని.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి చీఫ్ విప్, గాంధీల ఇండ్లు, భూములు హైడ్రాకు ఎందుకు కనబడటం లేదని.. గరీబోళ్ల ఇండ్లే హైడ్రాకు కనబడుతున్నాయా? అంటూ నిలదీశారు. 'హైడ్రా కతం హోనాహే.. కాంగ్రెస్ కో హరానేహే.. హైడ్రా బంద్ హోనాతో .. మాగంటి సునితమ్మకో జితానాహే' అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే మీ ఇండ్ల ముందుకు బుల్డోజర్ వస్తది.. అది రావొద్దు అంటే సునితమ్మను గెలిపించాలని పిలుపునిచ్చారు. ముస్లింలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసిందని.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రి ఇవ్వలేదన్నారు. కేసీఆర్ డిప్యూటీ సీఎం, హోం మినిస్టర్ ఇచ్చారని గుర్తు చేశారు. కేసీఆర్, మహమూద్ అలీ ఇద్దరే మొదట మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారన్నారు. షాదీ ముబారక్ కింద తులం బంగారం అన్నాడని.. తులం జాడ లేదు గానీ కల్యాణ లక్ష్మి చెక్కు ఏడాది దాటినా ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ కిట్ బందు, బతుకమ్మ చీర బందు, రంజాన్ తోఫా బంద్, ఓవర్సీస్ స్కాలర్ షిప్ బందు, దళిత బందు బందు, బీసీ బందు బందు, బస్తీ దవాఖాన ఖతం పట్టించారని ఆరోపించారు. హిందు, ముస్లీం అందరం కలిసి హైద్రాబాద్‌ను, తెలంగాణను కాపాడుకోవాలన్నారు. ఇది మాగంటి సునితమ్మ గెలుపు కాదని.. బీఆర్ఎస్ కార్యకర్తల గెలుపు, తెలంగాణ గెలుపుగా అందరం కలిసి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ కార్యకర్తలు బాగా కలిసి పనిచేస్తున్నారని.. కేటీఆర్, తాను జూబ్లిహిల్స్‌ను ఆనుకొని ఉన్నామన్నారు.సునితమ్మకు కుడి, ఎడమ చెయ్యిగా ఉంటామని చెప్పారు. కార్యకర్తలకు ఆపద వస్తే, మెసేజ్ చేస్తే చాలు నేను, తలసాని, కేటీఆర్ ముందుంటామని స్పష్టం చేశారు. ఉద్యమాలు, పోరాటాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్తకాదని.. భయపడాల్సిన అవసరం లేదన్నారు. కేసీఆర్ జూబ్లీహిల్స్ గెలిపించి బహుమతిగా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాబినెట్‌ను దించి.. మనం కూడా కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. తమ్ముడు విష్ణువర్ధన్ రెడ్డి సునితమ్మకు తమ్ముడిగా ఎంతో కృషి చేస్తున్నారని.. ఎక్కడ చూసినా కేసీఆర్ కు ఓటు వేస్తాం అని అంటున్నారని.. పెద్ద మెజారిటీతో సునీతమ్మను గెలిపించాలని హరీశ్‌రావు కోరారు.

## జూబ్లీహిల్‌లో కాంగ్రెస్ గుర్తుతో మజ్లిస్ పోటీ

హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఇందుకు సంబంధించి ప్రధాన పార్టీలు వారి అభ్యర్థుల ఖరారుపై సన్నాహాలు మరింత దూకుడును పెంచాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ.. అనేక మంది విద్యావంతులు, మేధావులు బీజేపీలో చేరుతున్నారని.. మంగళవారం నాటికి జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిని ప్రకటిస్తామన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు .అక్కడ కాంగ్రెస్ పోటీ చేస్తుందా, లేక మజ్లిస్ పోటీ చేస్తుందా అనేది ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. ప్రస్తుతం మజ్లిస్ అభ్యర్థి కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేస్తున్నాడు. హస్తం గుర్తుతోనే పతంగిని ఎగరేస్తున్నారు. ఇది జూబ్లీహిల్స్ ప్రజలను మోసం చేయడమే అని అన్నారు. ఇకపోతే, జూబ్లీహిల్స్‌ను ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని.. అక్కడ ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా లేదన్నారు. ఇంకా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని.. అవన్నీ 420 కేసులే అన్నారు. బీజేపీనే గెలిపించాలని ప్రజలను కోరుతున్నామని ఆయన అన్నారు. నిజమైన ప్రతిపక్షంగా మేమే కాంగ్రెస్‌ను నిలదీస్తాం అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, బిఆర్ఎస్ పార్టీలో గెలిచినవాళ్లు ఆ పార్టీలో ఉంటారో లేదో తెలియదన్నారు. చివరికి వాళ్లు పార్టీ మారక తప్పదని.. పార్లమెంట్ ఎన్నికలలో మరో పార్టీ నుండి బి ఫార్మ్ తీసుకుని పోటీ చేసే పరిస్థితి వస్తుందని అన్నారు. జూబ్లీహిల్స్ లో బీజేపీ గెలుస్తుందనే నమ్మకం మాకు ఉందని ధీమా వ్యక్తం చేశారు.ఉప ఎన్నికలో కాంగ్రెస్ పోటీ చేస్తోందా?మజ్లిస్ పోటీ చేస్తోందా? అని భాజపా ప్రశ్నించారు. కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ అభ్యర్థి పోటీ చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గతంలో మజ్లిస్ నుంచి పోటీ చేశారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మజ్లిస్ అధినేతను ఆయన కలిశారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పాలనను జూబ్లీహిల్స్ ప్రజలు చూశారు. ఈ రెండు పార్టీలు నగరాన్ని అధ్వానంగా తయారు చేశాయి. విశ్వనగరం చేస్తామన్న భారత రాష్ట్ర సమితి.. విషాద నగరంగా మార్చింది. జూబ్లీహిల్స్ ప్రజలు భాజపాను ఆదరించాలి. నియోజకవర్గంలోని మేధావులు, సినీ ప్రముఖులు మా పార్టీకి ఓటు వేస్తారని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అక్రమాలు



హైదరాబాద్:జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలను కాంగ్రెస్ నేతలు ప్రలోభపెడుతున్నారని, ఓటర్లను భయపెడుతున్నారని ధ్వజమెత్తారు.ఈ మేరకు కాంగ్రెస్ పై రాష్ట్ర ఎన్నికల సంఘానికి సోమవారం బీఆర్కే భవన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో పలు అంశాలని కేటీఆర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ నేతలు పెద్ద కుట్రకు తెరలేపారని ఆక్షేపించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీ అవుతోందని అంటుంటే, జూబ్లీహిల్స్‌లో మాత్రం కాంగ్రెస్ నేతలే ఓటు చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 20 వేల దొంగ ఓట్లని సృష్టించారని ఫైర్ అయ్యారు. ఆధారాలతో సహా రాష్ట్ర ఎన్నికల సంఘానికి పిర్యాదు చేశానని తెలిపారు. కొవ్వూరి కార్తీక్ పేరుతో మూడు చోట్ల ఓట్లు ఉన్నాయని.. దీపక్ శర్మ అనే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. కింది స్థాయి అధికారులు కాంగ్రెస్‌తో కుమ్మక్కై దొంగ ఓట్లను సృష్టించారని మండిపడ్డారు. దొంగ ఓట్ల పైన విచారణ జరగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌తో కుమ్మక్కైన కింది స్థాయి అధికారులపైన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక నామినేషన్ ప్రక్రియ పూర్తి అయ్యేలోపు 20 వేల దొంగ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక జరగాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

## న్యాయ వ్యవహారాల్లోనూ సాంకేతికత

హైదరాబాద్:న్యాయరంగంలో సాంకేతికత విపరీతంగా పెరిగిందని.. ఇప్పుడు టెక్నాలజీ వాడి న్యాయపరమైన పత్రాలు రాయొచ్చు, అనాలిసిస్ చేయొచ్చని మంత్రి వివేక్ అన్నారు. టెక్నాలజీ తో పాటు హ్యూమానిటీ ఉండాలని.. ఎందుకంటే హ్యూమానిటీ లేకపోతే దీర్ఘకాలం ఏ రంగంలో నిలబడలేమని అన్నారు. బాగ్ లింగంపల్లిలోని అంబేద్కర్ లా కాలేజీలో విద్వత 2025 లా ఫెస్ట్ కి ముఖ్య అతిథిగా మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. అక్టోబర్ 13 నుంచి 16వ తేదీ వరకు జరగనున్న లా ఫెస్టివల్‌ను మంత్రి వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 1990లలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు 2020లలో పూర్తిగా మారిపోయాయని... న్యాయరంగంలో కూడా న్యాయమూర్తుల దృక్పథం, న్యాయవాదుల వైఖరి మారుతోందని అన్నారు. మనం కూడా వాటికి అనుగుణంగా మారాలని అన్నారు. నేను స్వయంగా ఒక ఇండస్ట్రియలిస్ట్ ని.. 5 లక్షల పెట్టుబడితో ప్రారంభించి, 2 వేల కోట్ల వ్యాపారం వరకు తీసుకువచ్చానని అన్నారు. ఇది సాధ్యమైంది కేవలం కష్టపడి, నిజాయితీగా పనిచేయడం వల్లే అని అన్నారు మంత్రి వివేక్. నేను మెడిసిన్ డాక్టర్, ఇండస్ట్రీ గురించి ఏమీ తెలియదు.. అయినా కానీ కామన్ సెన్స్, కష్టపడి పనిచేయాలనే ఆసక్తి వల్లే సాధించ గలిగానని అన్నారు.. ఏ రంగంలోనైనా విజయం కావాలంటే కష్టపడాలని, నిజాయితీగా ఉండాలని, మనుషుల సమస్యలు అర్థం చేసుకోవాలని అన్నారు. అంబేద్కర్ కళాశాల ఈ సారి దేశవ్యాప్తంగా విద్యార్థులను ఆహ్వానిస్తూ ఇలాంటి ఉత్సవం నిర్వహించడం గొప్ప విషయమని... కాకా కేవలం 10వ తరగతి చదివినవారు అయినా, పేదలకు విద్య అందించాలి, అవకాశాలు కల్పించాలి అన్న దృక్పథంతో ఉన్నారని అన్నారు. ఆ దృష్టిని ముందుకు తీసుకెళ్లడం మన బాధ్యత అని అన్నారు మంత్రి వివేక్.ఈ కళాశాల 80 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం ఒక గొప్ప ఆలోచన అని... ఇది పోటీని, కృషిని పెంచుతుందని అన్నారు మంత్రి వివేక్. మా కుటుంబం కార్మిక ఉద్యమం నేపథ్యంతో ఉందని... నేను కార్మిక శాఖ మంత్రిగా కొత్త చట్టాలపై పనిచేశానని... ముఖ్యంగా గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన రక్షణ ఉండేలా ఒక చట్టం రాబోతోందని అన్నారు. అలాగే పదేళ్లుగా పెరగని కనీస వేతనాల వ్యవస్థను సరిచేయడం కూడా జరుగుతోందని అన్నారు.

## కరూర్ తొక్కిసలాట ఘటన

న్యూఢిల్లీ: టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ఇటీవల కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ ఘటనపై సుప్రీం కోర్టు సిబిఐ విచారణకు ఆదేశించింది. ఈ ఘటనలో కనీసం 41మంది దుర్మరణం చెందారు. తమిళనాట ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశించింది. సీబీఐ దర్యాప్తునకు మద్రాసు హైకోర్టు నిరాకరించడంతో పిటిషనర్లు సుప్రీంను ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. దర్యాప్తుపై పర్యవేక్షణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటుచేసినట్లు తెలిపింది. కరూర్ తొక్కిసలాట నేపథ్యంలో పౌరుల ప్రాథమిక హక్కులపై జస్టిస్ జె.కె.మహేశ్వరి, ఎన్.వి.అంజరియాల తో కూడిన ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొంది. దీనిపై అన్ని పార్టీలు వ్యక్తంచేస్తున్న అనుమానాలు తొలగాలంటే సమగ్ర దర్యాప్తు అవసరమని.. అందువల్లే ఈ కేసును సీబీఐకి బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రతినెలా కేసు పురోగతిని కోర్టుకు సమర్పించాలని సీబీఐని ఆదేశించింది. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో 41 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్ దర్యాప్తునకు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును విజయ్ ఇప్పటికే అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి అస్రాగార్గ్ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటైంది. పోలీసుల దర్యాప్తు, అధికారుల పాత్రపై తాము ఇదివరకే ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ.. రాష్ట్ర పోలీసు అధికారులతోనే మద్రాస్ హైకోర్టు సిట్‌ను ఏర్పాటుచేసిందని టీవీకే తన పిటిషన్‌లో పేర్కొంది.

## యుద్ధవిరమణ వేళ ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన

టెల్‌అవీవ్: హమాస్‌తో యుద్ధ విరమణను స్వాగతిస్తూ, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసించారు. థాంక్యూ వెరీమచ్ బీబీ, గొప్పపని చేశావని ప్రధాని బెంజమిన్ నెతన్యాహును పొగిడారు. రెండేళ్లుగా తమ చెరలో ఉన్న బందీలను హమాస్ విడిచిపెట్టిన తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ చట్టసభలో మాట్లాడుతూ.. మధ్యప్రాచ్యంలో సరికొత్త చరిత్ర ఉదయిస్తోంది. ఈ పవిత్ర భూమిలో శాంతి వీచికలు వీస్తుండగా ఆకాశం నిర్మలంగా మారింది. తుపాకులు మూగబోయాయి. ప్రస్తుతం అమెరికాలో ఉన్న స్వర్ణయుగం ఇజ్రాయెల్‌లో ప్రారంభమైంది. బందీలు తిరిగివచ్చారు. ఈ మాట చెప్పడం ఎంతో బాగుంది. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి మేం సమయాన్ని వృథా చేస్తున్నామని చాలామంది అన్నారు. కానీ మేం సాధించాం అని ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచయుద్ధంలో యూదులపై నాజీలు సాగించిన నరమేధం హోలోకాస్ట్ తర్వాత యూదులపై జరిగిన అత్యంత దారుణంగా అక్టోబర్ 7 దాడులను అభివర్ణించారు. అమెరికా ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని బాధిత కుటుంబాలను ఉద్దేశించి పేర్కొన్నారు. అలాగే మధ్యప్రాచ్యంలో అమెరికా ప్రత్యేక రాయబారిగా ఉన్న స్టీవ్ విట్కాఫ్, తన అల్లుడు, సలహాదారుడు జేర్డ్ కుష్నర్‌ను ఈ సందర్భంగా కొనియాడారు. ఇజ్రాయెల్- హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో వీరు కీలకపాత్ర పోషించారు. అయితే ట్రంప్ మాట్లాడుతోన్న సమయంలో కొందరు ఎంపీలు నిరసన వ్యక్తంచేశారు. మారణహోమం అంటూ నినాదాలు చేశారు. దాంతో వారిని చట్టసభ నుంచి బయటకు పంపివేశారు. ఈ నిరసనలపై ట్రంప్‌నకు స్పీకర్ క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారమంతా గమనించిన ట్రంప్.. సమర్థవంతంగా పనిచేశారని చమత్కరించారు. దాంతో సభ్యులంతా చిరునవ్వులు చిందించారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. అక్కడ ఇజ్రాయెల్ చట్టసభ్యులు అగ్రరాజ్య అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. కాల్పులు ఒప్పందం చేసినందుకు గానూ.. రెండున్నర నిమిషాలు పాటు లేచి నిలబడి కరతాళధ్వనులతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఇజ్రాయెల్‌కు అమెరికా ఎప్పుడూ తోడుగా ఉంటుందని హామీనిచ్చారు. ఈ సమయంలో ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో కాస్త గందరగోళం నెలకొంది. ట్రంప్ మాట్లాడుతున్న సమయంలో పాలస్తీనా-ఇజ్రాయెల్ జాయింట్ పొలిటికల్ పార్టీకి చెందిన ఎంపీ ప్లకార్డు ప్రదర్శించారు. 'పాలస్తీనాను గుర్తించాలి' అంటూ నినాదాలు చేశారు.

## నకిలీ మద్యం సూత్రధారి జోగి రమేశ్

విజయవాడ: నకిలీ మద్యం కేసులో నిందితుడు జనార్దన్‌రావు సంచలన విషయాలు బయటపెట్టాడు. వైకాపా పాలనలో జోగి రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ జరిగిందని పేర్కొన్నాడు. కూటమి ప్రభుత్వం రాగానే నిఘా పెరగడంతో తయారీ ఆపేసినట్లు వివరించాడు. ఏప్రిల్‌లో జోగి రమేశ్ ఫోన్ చేసి నకిలీ మద్యం తయారు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు సహకరించాలని కోరారు. నకిలీ మద్యం తయారీ మొదట ఇబ్రహీంపట్నంలో పెట్టాలనుకున్నాం. జోగి రమేశ్ ఆదేశాలతో తంబళ్లపల్లిలో తయారీ ప్రారంభించాం. తంబళ్లపల్లి అయితే చంద్రబాబుపై బురద జల్లొచ్చని జోగిరమేశ్ చెప్పారని జనార్దన్ రావు తెలిపాడు.ఏపీ నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న అద్దేపల్లి జనార్దన్ రావు సంచలన విషయాలు బయటపెట్టారు . వైసీపీ పాలనలో జోగి రమేష్ ఆధ్వర్యంలో నకిలీ మద్యం తయారీ చేసినట్టు ఆయన చెప్పారు. అయితే, ఏపీలో ప్రభుత్వం మారగానే నకిలీ మద్యం తయారీ నిలిపివేశామని జనార్దన్ రావు చెప్పుకొచ్చారు. నకిలీ మద్యం తయారీ వెనుక జరిగిన అన్ని విషయాల్నీ జనార్దన్‌రావు ఒక వీడియో రూపంలో వెల్లడించారు. ఇప్పుడు ఈ వీడియో రాజకీయ వర్గాలను కుదిపేస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో జోగి రమేష్ మళ్ళీ నకిలీ మద్యం తయారు చేయమన్నారని జనార్దన్ రావు వెల్లడించారు. 'కూటమి ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించే కుట్రతో.. మళ్ళీ నకిలీ మద్యం తయారీ మొదలు పెట్టాలని జోగి రమేష్ నాతో చెప్పారు. ఇబ్రహీంపట్నంలో పెట్టాలి అనుకున్నా కానీ, జోగి రమేష్ ఆదేశాలతో.. తంబళ్లప్లలె నియోజకవర్గంలో నకిలీ మద్యం తయారీ మొదలుపెట్టాం. తంబళ్లప్లలె నుంచి ప్రారంభిస్తే ప్రభుత్వంపై బురద జల్లొచ్చని జోగి రమేష్ అన్నారు. రూమ్ అద్దెకు తీసుకొని లిక్కర్ తయారీకి అన్ని యంత్రాలు తీసుకొచ్చాం. ఆర్థిక ఇబ్బందులు నుంచి బయట పడేస్తానని జోగి రమేష్ నాకు హామీ ఇచ్చారు. అంతా రెడీ అయ్యాక నన్ను ఆఫ్రికాలో ఉన్న ఫ్రెండ్ దగ్గరకు పంపారు. జోగి రమేష్ తన మనుషుల ద్వారా లీక్ ఇచ్చి రైడ్ చేయించారు. తద్వారా ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని కుట్ర చేశాడు.' అని జనార్థన్ రావు సంచలన విషయాలు బయటపెట్టారు. అంతేకాదు, 'టీడీపీ నుంచి సస్పెండ్ చేయడంతో జోగి రమేష్ మరో ప్లాన్ వేశారు. ఇబ్రహీంపట్నంలో కూడా రైడ్ చేయిద్దాం సరుకు తీసుకొచ్చి పెట్టు అని అన్నారు. జోగి రమేష్ చెప్పినట్టే లీక్ ఇచ్చి రైడ్ చేయించారు, సాక్షి మీడియా కూడా ముందే ఉంది. అనుకున్నది జరిగింది.. ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చింది. నువ్వు ఇక్కడకు రావాల్సిన అవసరం లేదని జోగి రమేష్ అన్నారు. అంతా చూసుకుంటా బెయిల్ ఇప్పిస్తానని చెప్పి జోగి రమేష్ హ్యాండ్ ఇచ్చాడు. నా తమ్ముడిని కూడా నకిలీ మద్యం కేసులో జోగి రమేష్ ఇరికించాడు. జై చంద్రారెడ్డికి నకిలీ మద్యంతో అసలు సంబంధం లేదని జనార్దన్ రావు చెప్పారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్: హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల పర్వం మొదలయ్యింది. నామినేషన్లను స్వీకరించడానికి చివరి తేదీ అక్టోబర్ 21 మంగళవారంగా నిర్ణయించింది. . అలాగే నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 22 బుధవారం నాడు జరుగుతుంది. అభ్యర్థిత్వం ఉపసంహరణకు చివరి తేదీగా అక్టోబర్ 24 శుక్రవారంగా నిర్ణయించారు. పోలింగ్ నవంబర్ 11న నిర్వహిస్తారు. అలాగే ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరిపి అదేరోజు ఫలితం ప్రకటిస్తారు. అభ్యర్థులు తమ నామినేషన్లను షేక్‌పేట్ తాసీల్దార్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. నామినేషన్లను ఫారం-2బిలో దాఖలు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థి తప్పనిసరిగా ఫారం-26లో అఫిడవిట్‌ను సమర్పించాలి. అన్ని పత్రాలపై అభ్యర్థి సంతకం, నోటరీ సంతకం, నోటరీ సీల్‌తో నోటరైజ్ చేయాలి. అక్టోబర్ 19 ఆదివారం, అక్టోబర్ 20 దీపావళి తేదీల్లో పబ్లిక్ సెలవులు కారణంగా నామినేషన్లను స్వీకరించబడవు. ఇక ఈ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థికి కనీసం 25 సంవత్సరాలు నిండి ఉండాలి. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులకు నియోజకవర్గానికి చెందిన ఒక్క ఓటరు ప్రపోజర్‌గా ఉండాలి. ఇతర అభ్యర్థులకు మాత్రం నియోజకవర్గానికి చెందిన పది మంది ఓటర్లు ప్రపోజర్లుగా ఉండాలి. అలాగే సెక్యూరిటీ డిపాజిట్ విషయానికి వస్తే జనరల్ కేటగిరీకి రూ.10,000, ఎస్సీ/ఎస్టీ కేటగిరీకి కుల ధృవీకరణ పత్రంతో పాటు రూ.5,000 నగదు చెల్లించాలి.

## పోలీస్ శాఖను మూసేయడం మంచిది




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖను మూసివేయడం మేలని ఏపీ హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో డీజీపీ, పోలీసు శాఖ నిద్రపోతోందని.. పోలీసు వ్యవస్థ పనిచేసేది ఇలాగేనా అని ప్రశ్నించింది. తిరుపతి పరకామణి కేసు విచారణ సందర్భంగా పోలీసు శాఖ పనితీరుపై హైకోర్టు ఆగ్రహించిందది. రికార్డులు సీజ్ చేయమని సెప్టెంబర్ 19వ తేదీన ఉత్తర్వులు ఇచ్చినా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించింది. సీఐడీలో ఐజీ పోస్టు లేదనే కారణంతో ఆదేశాలు అమలు చేయరా..? అని నిలదీసింది. నిబద్ధత ఉంటే ఐజీ స్థాయి అధికారిని నియమించి రికార్డులు సీజ్ చేయమని డీజీపీ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చేవారని స్పష్టం చేసింది. ఈ కేసు దర్యాప్తులో కీలకమైన రికార్డులను సీజ్ చేయడంలో డీజీపీ విఫలం అయ్యారన్న ÷ర్ అయింది ఏపీ హై కోర్టు. ఆధారాలను తారుమారు చేసేందుకు వీలుగా తప్పు చేసిన వారికి పోలీసులు సహకరించారని ఆరోపించింది. పోలీసు శాఖ చర్యలే ఈ కేసులో ఎంత నిజాయితీగా వ్యవహరించాయో చెబుతున్నాయని ఎద్దేవా చేసింది. రికార్డులు సీజ్ చేసి హైకోర్టు ముందు ఉంచాలని సీఐడీ డీజీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ విచారణ అక్టోబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. పరకామణిలో అక్రమాలపై ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది ఏపీ హైకోర్టు.

# మద్యం మాఫియా రాజ్యం ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న టీడీపీ ప్రభుత్వం!"

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**





ఎమ్మిగనూరు అక్టోబర్ 13 సోమవారం "నకిలీ మద్యం వెనుక టీడీపీ ముసుగు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టిన చంద్రబాబు!""ప్రజల ప్రాణాలు పణంగా పెట్టి %-% చంద్రబాబు పాలనలో మద్యం మాఫియా ఉన్మాదం, వైసీపీ నిరసన ర్యాలీతో కదిలిన ఎమ్మిగనూరు ప్రజలు"వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం పిలుపు మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారి, రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి గారి మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోనీ పార్టీ కార్యాలయం నుండి ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు నిరసన తెలియజేసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ బుట్టా శివ నీలకంఠ , శ్రీ ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి మరియు శ్రీ బుట్టా ప్రతులు మరియు నియోజకవర్గ స్థాయి నాయకులు కె. ఆర్ మురహరి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏలుతున్న ప్రభుత్వ పెద్దలు, రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచెత్తారు. ఎక్కడిక్కడ నకిలీ ఫ్యాక్టరీలు పెట్టి, కల్తీ మందు తయారుచేసి, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, వారికి అమ్మి అడ్డంగా కోట్ల రూపాయల సంపాదించుకున్న ఒక దారుణమైన మాఫియా కథ ఇటీవలే బటయపడింది. చిత్తూరు జిల్లా ఎక్కడో సరిహద్దు నియోజకవర్గం తంబళ్లపల్లె నియోజకవర్గం, ములకల చెరులో బయటపడ్డ టీడీపీ వాళ్ల కల్తీ ఫ్యాక్టరీ లింకులు.. తర్వాత బెజవాడలోనూ బయటపడ్డాయి. జరిగిన ఘటలను అన్నింటినీ ఒక చోట పేర్చి చూస్తే.., ఈ మాఫియా ఎంత విస్తారంగా ఉందో మనకు తెలుస్తుంది. కల్తీ మద్యాన్ని ఎలా తయారు చేస్తున్నారు, దానికి ముడిసరుకును ఎలా తెచ్చుకుంటున్నారు, అసలు బాటిళ్ల తరహాలోనే ఈ కల్తీ మందం బాటిళ్లను ఎలా తయారు చేస్తున్నారు, వాటి లేబుళ్లను ఎలా తయారు చేస్తున్నారు, అసలు బాటిళ్లలా ఫెర్ఫెక్ట్ సీళ్లు ఎలా వేస్తున్నారో రాష్ట్రం మొత్తం, దేశం మొత్త చూసింది. కాకలుతీరిన మాఫియా ముఠాలు మాత్రమే ఇలాంటి దందాను చేయగలవు. ఇలాంటి వ్యవహారాల్లో ఆరితేరిన తెగులుగుదేశం పార్టీ మనుషులు అత్యంత పగడ్బందీగా దీన్ని నడుపుతున్నారు. వాళ్ల చేసిన మద్యం అక్రమాలకు సంబంధించి ప్రతి ఆధారం కూడా ఫొటోలు సాక్షిగా, వీడియోల సాక్షిగా బయటపడింది ఇందులో బయటపడ్డ వాళ్లు ఎవరు గత ఎన్నికల్లో టీడీపీ నుంచి తంబళ్లపల్లె ఇన్ఛార్జిగా పోటీచేసిన దాసరపల్లి జయంద్రారెడ్డి, ఆయన బావమరిది గిరిధర్రెడ్డి, మరొక టీడీపీ నాయకుడు కట్టా సరేంద్ర నాయుడు, మరొక వ్యక్తి జనార్ధనరావు వీళ్లంతా ఒక ముఠా వీళ్లు నకిలీ మద్యాన్ని తయారు చేయడం, రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న లిక్కర్ షాపులకు సప్లై చేయడం, వాళ్లు అక్కడ అమ్మడం, టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న బెల్టుషాపులకు సప్లై చేయడం ఇదంతా ఒక దందాలా కొనసాగుతోంది అందుకనే చంద్రబాబుగారు అధికారంలోకి రాగానే ప్రభుత్వం మద్యం దుకాణాల మీద బురదజల్లి, వాటిని లేపేశాడు మొత్తం లిక్కర్ వ్యాపారాన్ని తన మనుషుల చేతిలో పెట్టి, అటు ఆ దందా, ఇటు ఈ కల్తీ లిక్కర్ దందా రెండూ చేస్తున్నాడు ఆధారాలతో అడ్డంగా దొరికిపోయిన తర్వాత చంద్రబాబు ఇప్పుడు డైవర్షన్ గేమ్స్ ఆడుతున్నాడు అసలు జయచంద్రారెడ్డి తెలుగుదేశం మనిషే కాదు, ఈ నిందితులెవ్వరూ తెలుగుదేశం వాళ్లు కారు, వీళ్లంతా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోవర్డులు అని ప్రచారం చేస్తున్నాడు. అంటే అడ్డంగా దొరికిపోయిన వాడ్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోవర్టు అంటాడు, దొరక్కపోతే వాడు చల్లగా ఈ కల్తీ మందు దందా చేస్తూ, దొరకలాగ నడుపుకుంటూ పోతాడు జయచంద్రారెడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోవర్టు రెండు సంవత్సరాలుగా ఎందుకు తెలయలేదు? గతంలో టీడీపీ నుంచి ఎమ్మెల్యే చేసి, 2019లోకూడా టీడీపీ నుంచి పోటీచేసిన శంకర్యాదవ్కు టీడీపీ టిక్కెట్టు ఎందుకు ఇవ్వలేదు? దీనికి చంద్రబాబు సమాధానం చెప్పగలడా జయచంద్రారెడ్డికి ఏ బేసిస్ మీద టిక్కెట్లు వచ్చిందో చంద్రబాబుకు తెలియదా? వయా కిలారు రాజేష్, ఆతర్వాత లోకేష్ ఇదే కదా రూటు అంది అందరికీ తెలిసిందే కదా? శంకర్యాదవ్ దగ్గర డబ్బులు సరిపడా లేవు కాబట్టి, జయచంద్రారెడ్డి కట్టకట్టలు డబ్బులు ఇచ్చాడు కాబట్టి చంద్రబాబు ద్వారా లోకేష్ టిక్కెట్టు ఇప్పించాడు ఇది అందరికీ తెలిసిందే కదా? గడచిన ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వడానికి ముందే జయంద్రారెడ్డి ఒక్క బటన్తో రాజేష్కు కట్టకట్టలు పంపడం, ఆ కట్టలు లోకేష్కు చేరడం, లోకేష్ చేరుకున్నాయని నిర్ధారించుకున్న తర్వాత చంద్రబాబునాయుడు టిక్కెట్టు ఇవ్వడం. ఇదికదా వాస్తవం మరి వైయస్సార్సీపీ కోవర్టు అంటూ ఇప్పుడు ప్లే ఫిరాయించి ఎవర్ని మోసం చేద్దామని ఈ డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు పెద్దిరెడ్డిగారికి సన్నిహితుడైతే మీరెందుకు టిక్కెట్ ఇచ్చారు? పెద్దిరెడ్డ ఇతమ్ముడిమీద పోటీ ఎందుకు పెట్టారు? ఏడాదిన్నర తర్వాత మీకు కోవర్టుగా కనిపించాడా? అలా అయితే మా పార్టీనుంచి, మీరు డబ్బులు తీసుకుని టిక్కెట్లు ఇచ్చిన నెల్లూరు ఎంపీ వీపీఆర్ కూడా మా కోవర్టే, మాగుంట శ్రీనివాసులరెడ్డి మా కోటవర్టే. లావు కృష్ణదేవరాయులు మా కోవర్టే తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు మా కోవర్టేకోటంరెడ్డి శ్రీధర్రెడ్డి మా కోవర్టే. కొలుసు పార్థసారథి, రాం ప్రసాదర్రెడ్డి, అలాగే సుభాష్ ఈముగ్గురు మంత్రులూ మా కోవర్టులేనని చంద్రబాబు ఒప్పుకుంటున్నాడా? నీడన చూసి కూడా భయపడే చంద్రబాబు కోవర్టులను పెట్టుకుంటాడా? మీరు అడ్డంగా దొరికిపోయి, ఇలాటి పిచ్చి పిచ్చి కథలు చెప్తున్నారు మీరు ఎంత డిఫెన్సే ఉన్నారో అర్థం అవుతోంది వైయస్సార్సీపీకి చెందిన వారితో కలిసి ఆఫ్రికాలో ఈ కల్తీ లిక్కర్ కేసు నిందితులు వ్యాపారాలు చేశారు వారితో జయచంద్రారెడ్డికి సంబంధాలు ఉన్నాయంటూ ఇంకో డైవర్షన్ చేస్తున్నారు.





## ఎమ్మిగనూరు పట్టణ అభివృద్ధిని విస్మరించి,అభివృద్ధి జపాన్ని జపిస్తున్న మున్సిపల్ అధికారులు,

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు అక్టోబర్ 13 సోమవారం మొన్నటి రోజు కురిసిన వర్షాలకు శివార్ కాలనీల ప్రజలకు మౌలిక సదుపాయాలు లేక నరకయాతనMLA తమరైన స్పందించి శివార్ కాలనీలలో ప్రజలకు సి సి రోడ్లు,డ్రైనేజీలు,వీధిలైట్లు,తాగునీటి పైపు లైన్స్ వంటివి ఏర్పాటు చేసి ప్రజలను ఆదుకోవాలని ఎమ్మిగనూర్ CPI పట్టణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా: సిపిఐ

## ప్రధాని మోదీ జిల్లా పర్యటన విజయవంతం కావాలని ఎమ్మిగనూరులో హెూమం చేపట్టిన బిజెపి నాయకులు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు అక్టోబర్ 13 సోమవారం**



ఈనెల 16వ తేదీ ఉమ్మడి కర్నూలు జిల్లా కు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సూపర్ జీఎస్టి ,సూపర్ సేవింగ్స్ పర్యటన సందర్భంగా ఎమ్మిగనూరులో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి , నవగ్రహ హెూమం మరియు రుద్ర హెూమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ హెూమం ప్రధాని మోదీ గారి మన జిల్లా పర్యటన విజయవంతం కావాలని దేశంలో జీఎస్టీ తగ్గిన తర్వాత మొట్టమొదటి సభ కారణంగా ఎటువంటి ఆటంకాలు ఎదురవకుండా ఉండాలని వారు చేస్తున్నట్టు చెప్పారు ఈ కార్యక్రమంలో దేశాయ్ నెట్వర్క్ అధినేత మరియు బిజెపి నాయకులు గురురాజ దేశాయ్, జిల్లా కార్యదర్శి 21వ వార్డ్ కౌన్సిలర్, %ఎ+ూ% దయాసాగర్ బిజెపి సీనియర్ నాయకులు లలిత్ జైన్ మరియు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బి ఎల్ నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పర రామ్ చరణ్, బిజెపి సీనియర్ నాయకులు రామన్న గౌడ్, మరియు ముఖ్యమైన కార్యకర్తలు.. శిల్పి భాస్కర్, గాజుల సురేంద్ర, కాసుల రాము, లోకేష్, నరసప్ప, రంగస్వామి, %దీచీ% ఈరన్న నందవరం మండల నాయకులు శివ, దండు వీరేష్, వడ్డె బజారి, మల్లికార్జున ఆచారి, రవి మరియు కార్యకర్తల పాల్గొన్నారు.

## సూపర్ జి.ఎస్.టి. 2.0 తగ్గింపును సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, అక్టోబర్ 13.**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్ జి.ఎస్.టి. 2.0 తగ్గింపు వలన కలిగే ప్రయోజనాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య పిలుపునిచ్చారు. సూపర్ జీఎస్టీ 2.0 వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం నుండి టౌన్ క్లబ్ కూడలి వరకు నగరపాలక సంస్థ, జిఎస్టి సిబ్బంది స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ సూపర్ జి.ఎస్.టి. 2.0 పై నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశలా మేరకు సచివాలయాల పరిధిలో కార్యక్రమాలు నిర్వహించామని, కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో ప్రత్యేకంగా పోటీలు నిర్వహించామని తెలిపారు. స్కూటర్ ర్యాలీ ద్వారా కూడా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ నెల 19 వ తేదీ వరకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జి.ఎస్.టి. పన్ను రేటును రెండు స్లాబ్లుగా మార్చాయని, అంటే 28శాతం నుండి 18 శాతం మరియు 12 నుండి 5 శాతం కి తగ్గించబడిందని తెలిపారు. అలాగే కొన్ని వస్తువులు 0% అమలులోకి వచ్చాయని తెలిపారు. ఈ సూపర్ జి. ఎస్. టీ 2.0 తగ్గింపుని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, నగరపాలక, జి.ఎస్.టీ. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టీ 2.0 తగ్గింపును సద్వినియోగం చేసుకోండి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 13**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్ జి.ఎస్.టి. 2.0 తగ్గింపు వలన కలిగే ప్రయోజనాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి సునీల్ రాణి అన్నారు. సోమవారం పోలకల్ సచివాలయం 2 నందుసూపర్ జీఎస్టీ 2.0 వలన కలిగే ప్రయోజనాలు, ప్రధానమంత్రి మోడీ పర్యటనపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలుగుదేశం మండల కన్వీనర్ చంద్రశేఖర్, సింగిల్ విండో అధ్యక్షులు చిన్న తిమ్మప్ప, తెలుగుదేశం సీనియర్ నాయకులు అమర్నాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎస్టీ తగ్గింపు పై బైక్ ర్యాలీ నిర్వహించి,ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ నెల 19 వ తేదీ వరకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ పన్ను రేటును రెండు స్లాబ్లుగా మార్చాయని, అంటే 28శాతం నుండి 18 శాతం మరియు 12 నుండి 5 శాతం కి తగ్గించబడిందని తెలిపారు. అలాగే కొన్ని వస్తువులు 0% అమలులోకి వచ్చాయని తెలిపారు. సూపర్ జీఎస్టీ 2.0 తగ్గింపుని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రధాని పర్యటనపై సచివాలయ సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏలు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి షాక్.. టీడీపీలోకి జంప్. కూటమి సంక్షేమ ఆదరనె.!

**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ సమక్షంలో గోనెగండ్ల వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



లిఎమ్మిగనూరు అక్టోబర్ 13 సోమవారం నియోజకవర్గం గోనెగండ్ల వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ గారి సమక్షంలో వైసీపీ మండల ఉపాధ్యక్షులు రమణి కుమారి అనుచరులు దాదాపు 200 మంది టీడీపీలో చేరారు. కూటమి పథకాలకు ఆకర్షతులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారు పార్టీ బలోపేతంకు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వారిని సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారికి భారీ గజమాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబరు 16న శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, అక్టోబర్ 13**



తిరుపతి శ్రీ స్వామివారి ఆలయంలో అక్టోబరు 20న దీపావళి ఆస్థానం సందర్భంగా అక్టోబర్ 16వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. దీపావళి ఆస్థానం సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా అక్టోబర్ 16న ఉదయం 5 గం.లకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన, నివేదన, శాత్తుమొర జరుగనుంది, తదుపరి 6.30 గం.ల. నుండి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా గోడలకు (లేపనం) పూస్తారు. అనంతరం భక్తులను ఉదయం 09.30 గంటల తర్వాత సర్వ దర్శనానికి అనుమతిస్తారు.

## విధులలోకి నూతన ఉపాధ్యాయులు



**సి.బెలగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 13**

కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలో భాగంగా నిర్వహించిన మెగా డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించిన నూతన ఉపాధ్యాయులకు సి.బెళగల్ మండల విద్యాశాఖ అధికారి సోమవారం నియామక పత్రాలు అందజేశారు. సి.బెలగల్ మండలానికి 43 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు, ముగ్గురు హిందీ టీచర్లను, 6 మంది పిఈటి టీచర్లు కేటాయించినట్టు మండల విద్యాశాఖ అధికారి జ్యోతి తెలిపారు. నూతన ఉపాధ్యాయులు నేడు పాఠశాలలో హాజరై తమకలను సహకారం చేసుకున్నారు. నూతన ఉపాధ్యాయులకు ఆయా పాఠశాల విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. నూతన ఉపాధ్యాయులు పాఠశాలలకు రావడంతో మండలంలోని పాఠశాలల్లో సందడి వాతావరణం నెలకొంది.

## మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కరించాలి ఏఐటీయూసీ

**ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్( Aituc)**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**








ఎమ్మిగనూరు అక్టోబర్ 13 సోమవారం పట్టణంలో ఉన్నా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపర్ డెండెంట్ డాక్టర్ సుధారాని వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్,తిమ్మగురుడు ఏఐటియుసి పట్టణ కార్యదర్శి విజేంద్ర వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్నటువంటి శానిటేషన్ సెక్యూరిటీ పేస్ట్ కంట్రోల్ కార్మికులకు కొత్తగా వచ్చినటువంటి ఏజెన్సీ కాంట్రాక్టర్లు జీవో నెంబర్ 138 ప్రకారం కనీస వేతనం 18600 సూపర్వైజర్లకు 21 వేల వేతనం అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ తో పాటు వారంతా సెలవులు ఆర్జిత సెలవులు జాతీయ పండగ సెలవులు అమలు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కొత్తగా వచ్చినటువంటి కాంట్రాక్టర్లు 50 సంవత్సరాలు నిండిన వారినంత ఉద్యోగాలు తొలగించాలని 8వ తరగతి చదివిన వారిని మాత్రమే పనిలో కొనసాగించాలని నిబంధనలు పెడుతూ కార్మికులకు కడుపు కొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలు ప్రకారం ఉద్యోగ వయోపరిమితి 58 ఉందని దానిని రాష్ట్ర ప్రభుత్వం 62 సంవత్సరాల కు పెంచిందని అధికారులకు తెలియదా అని వారు విమర్శించారు. డిగ్రీ అర్హత ఉంటేనే సూపర్వైజర్ల కొనసాగిస్తామని నిబంధన పెట్టడం ఎంతవరకు కరెక్ట్ అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నిబంధనలతో కార్మికులు కడుపు కొట్టకుండా పాత కార్మికులంతా కొనసాగించాలని కొత్తగా వచ్చేటువంటి కార్మికులకు ఈ నిబంధనలు వర్తింపజేయాలని వారు ఈ సందర్భంగా కాంట్రాక్టర్లకు సూచన చేశారు. ఈ సమస్యల పరిష్కరించాలి వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీధర్, వీరేష్, ఇస్మాయిల్, అబ్దుల్ ఖాదర్, నరసింహులు, వతదితరులు పాల్గొన్నారు.

## మోడీ పర్యటనను జయప్రదం చేద్దాం: మండల కన్వీనర్ చంద్రశేఖర్

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 13**



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 16 వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనను జయప్రదం చేయాలని మండల కన్వీనర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయం నందు ఎంపీడీఓ రాణెమ్మ అధ్యక్షతన సచివాలయ సిబ్బంది,విఓఏ, స్థానిక తెలుగుదేశం నాయకులతోలతో సమావేశం నిర్వహించారు. ఎన్డీఏ తీసుకొచ్చిన జీఎస్టీ 2. ఓ సంస్కరణలు ప్రయోజనాలపై ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ పర్యటనను నిర్వహిస్తోందని ఆమె తెలిపారు. అనంతరం మండల కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సి.బెళగల్ మండలానికి ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా 104 బస్సులు కేటాయించారని, వీటిలో పొదుపు లక్ష్మి మహిళలకు 70 బస్సులు, ఉపాధి హామీ వేతన దారులకు 20,వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు 14 బస్సులు కేటాయించారు.అలాగేప్రతి బస్సులో ఒక ప్రజా ప్రతినిధి, విఓఏ, ఒక సచివాలయ ఉద్యోగి ఉంటారని, వారు బస్సులోని ప్రజల సౌకర్యాలు తీరుస్తారని తెలిపారు. ఈ సభకు భారీగా జన సమీకరణ చేయాలని వారు తెలిపారు. ఖచ్చితంగా ప్రతి ఒక్కరు సహకారంతో నరేంద్ర మోడీ పర్యటన విజయవంతం చేస్తామని మండల కన్వీనర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్, ఏపీఓ రామన్న,, తెలుగు యువత అధ్యక్షుడు హరికృష్ణ, సింగిల్ విండో అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప, తెలుగుదేశం సీనియర్ నాయకులు అమర్నాథ్, ఎంపిటిసి ఈరన్న గౌడ్ ధనుంజయ,తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# దొమ్మర కులం కొత్త పేరు గిరి బలిజ నుండి బలిజ అన్న పదాన్ని వెంటనే తొలగించాలి.

కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు అర్జా రామకృష్ణ

ఉత్తేజిత




ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం దొమ్మర కులస్థుల ఆత్మగౌరవ పరిరక్షణ పేరుతో ఆ కులం పేరును గిరి బలిజ అని నామకరణం చేస్తూ అధికారిక ఉత్తర్వులు వెలువరించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర కాపునాడు అధ్యక్షులు శ్రీ అర్జా రామకృష్ణ, కర్నూలు నగర బలిజ సంఘం గౌరవ సలహాదారులు శ్రీ విజయభాస్కర్ అన్నారు. ఈరోజు స్థానిక ఐదు రోడ్ల కూడలి లోని %ఎణజు% కాంప్లెక్స్ లో గల కర్నూలు నగర బలిజ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు దొమ్మరి కులస్తులను వారి కులం పేరుతో అవమానించేలా పిలుస్తున్నారని వారి కులం పేరు మారుస్తూ %+.వా.చీశ% 5 ద్వారా వారి కులాన్ని గిరి బలిజ అని గుర్తిస్తున్నట్లు జి.ఓ జారీ చేయడం వలన మా బలిజ కులస్తుల మనోభావాలు దెబ్బ తిన్నాయన్నారు. దొమ్మరి కులస్తుల పట్ల జనాల్లో చిన్నచూపు ఉంటున్నదన్న భావనతో వారి కులం పేరులో మార్పు కోరుకోవడాన్ని సమర్ధించవలసిందే కానీ పేరు మార్పులో బలిజ అనే పదం చేర్చడం మా బలిజ కులస్తులకు ఆక్షేపణీయమని, ఇప్పటికే బలిజ లకు సంబందం లేని పలు కులాలకు బలిజ అన్న పదాన్ని చివర తగిలించి బలిజ కుల ఔచిత్యాన్ని, విశిష్టతను ప్రశ్నార్ధకంగా మార్చారని ఇక దీనిని ఏ మాత్రం సహించబోమని హెచ్చరించారు. కర్నూలు నగర బలిజ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మండ్లెం రవికుమార్, ఉపాధ్యక్షులు శ్రీ పసులపాటి అమర్నాథ్ మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలలో కొంతమంది రెడ్ల కుల ధ్రువీకరణ పత్రాలలో కాపు అని ఉండడం వలన కాపు కార్పొరేషన్ లోన్లను పొందినట్లు ఋజువులు ఉన్నాయని, ఆ విధంగా ఇప్పటికే బలిజ లకు అన్యాయం జరిగిందని, ఇప్పుడు ఇలా దొమ్మర కులం పేరులో బలిజ చేర్చడం వలన భవిష్యత్తులో దొంగ సర్టిఫికెట్లతో దొమ్మరి కులస్తుల అవకాశాలు దెబ్బ తినే అవకాశం కూడా ఉంటుందన్నారు. రాయలసీమలో బలిజలు ఓ.సి. లుగా ఉన్నారని, బలిజలకు ఏ మాత్రం సంబంధం లేని పలు బి.సి. కులాలకు పేరు మార్పు అన్న వంకతో వారి కులాల చివర బలిజ అన్న పదం చేర్చడం ద్వారా బలిజ కులస్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తున్నారని, దొమ్మర కులానికి కొత్తగా పెట్టిన పేరు గిరి బలిజ నుండి బలిజ అన్న పదాన్ని వెంటనే తొలగించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. త్వరలోనే అన్ని మండల కేంద్రాలు, కలెక్టర్ ఆఫీసు వద్ద నిరసన తెలియచేసి మెమోరాండం ఇస్తామని, అప్పటికి ప్రభుత్వం దిగి రాని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఏ విధంగా ఒక కులం పేరుని ఇంకో కులానికి పెడతారని ప్రశ్నిస్తూ, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు ఈ విషయంపై దృష్టి సారించి వెంటనే ఉపశమన చర్యలకు ఉపక్రమించాలని డిమాండ్ చేశారు. ఈ పత్రికా సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు ఈశ్వర్ కుమార్, కోశాధికారి శైలేష్ భాను, కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, ప్రకాష్, శేషు, వంశీకృష్ణ, మురళి మోహన్, మధుబాబు మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేద్దాం.

ఉత్తేజిత శిరివెళ్ల



డాక్టర్ ఈనెల 16వ తేదీ భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటన నేపథ్యంలో విచ్చేస్తున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు %ూ.ఎ.చీ%. మాధవ్ గారి ఆదేశాల మేరకు బహిరంగ సభకు ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని కూటమి నాయకులు కార్యకర్తలు అందరం భారీ జన సమీకరణతో పాల్గొని బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేద్దామని బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ మందుల రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగావారు మీడియాతో మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలను వాటి వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అందులో ముఖ్య ఉద్దేశంలో భాగంగా ఈ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు బిజెపి రాష్ట్ర నాయకుడు %ూ.ఎ.చీ%. మాధవపాల్గొనున్నారని అన్నారు. పీఎం నరేంద్ర మోడీ సభను బాధ్యతగా తీసుకొని ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని కూటమి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా విజయవంతం చేద్దామని వారు పిలుపునిచ్చారు.

# సిపిఆర్ గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

ఉత్తేజిత చాగలమర్రి



చాగలమర్రి మండలంలోని చాగలమర్రి-3 పరిధి లో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు సోమవారం కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ సురేంద్ర బాబు అధ్వర్యం లో బాల బాలికలకు సి పి ఆర్ గురించి వివరించి, సి పి ఆర్ ఎప్పుడు చేయాలి, ఎలా చేయాలి అనే విషయం మీద డెమో చూపించి, పిల్లలలో సి పి ఆర్ మీద నైపుణ్యం పెంపొందించేందుకు పోటీ పరీక్ష పెట్టడం జరిగింది.ఇందులో భాగంగా ఏఎన్ఎం సి హెచ్ .గార్లెట్, సరళ,పుష్పలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# బహిరంగ సభకు వచ్చే ప్రజలకు మంచినీరు, రవాణా, వైద్య సదుపాయాలు బాగా కల్పించండి

రాష్ట్ర రెవెన్యూ , రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్

కర్నూలు, ఉత్తేజిత



బహిరంగ సభకు వచ్చే ప్రజలకు మంచినీరు, రవాణా, వైద్య సదుపాయాలు బాగా కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ , రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ తెలిపారు..సోమవారం గౌరవ ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో ప్రధాన మంత్రి వర్యుల ఏర్పాట్ల పై రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు నారాయణ గారు, ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ గారు, రాష్ట్ర రెవెన్యూ , రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ గారు, రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గారు, రవాణా శాఖా మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గారు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలన్నారు..

ప్రధాని మోదీ పర్యటన రీత్యా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని మంత్రులు సూచించారు.. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా మంచినీరు, రవాణా, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు....సమావేశంలో ఐఏఎస్ అధికారి విజయ సునీత, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర గారు, అనంతపురం ఎంఎల్ఏ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారు, ఆదోని ఎంఎల్ఏ డా.పార్థసారథి, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వర రావు, కనిగిరి ఎమ్మెల్యే నరసింహ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్‌గా (ఏపీఐఐసీ) మంతెన రామరాజు, తదితరులు పాల్గొన్నారు..

# నూతన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం



ధర్మకర్తల మండలి చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు







ఉత్తేజిత ( శ్రీశైలం ప్రతినిధి)

అక్టోబర్ 13వ తేదీన శ్రీశైల దేవస్థానానికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ధర్మకర్తలమండలిని నియామకం చేసింది. ఈ మేరకు రాష్ట్రపభుత్వం జీ.ఓ. ఆర్‌టినెం. 1237, తేది: 10.10.2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. తదనుగుణంగా దేవదాయశాఖ కమిషనర్ వారు జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి నూతన ధర్మకర్తల మండలి చేత ఈ రోజు (13.10.2025) ఉదయం అసిస్టెంట్ కమిషనర్ మరియు సహాయ కార్యనిర్వహణాధికారి ఇ. చంద్రశేఖరరెడ్డి పదవీ ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ గౌరవ మంత్రివర్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్, ఆదోని నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు డా. వి. పార్థసారధి విచ్చేశారు. చంద్రవతి కల్యాణమండపంలో జరిగిన ఈ ప్రమాణస్వీకార కార్యక్రమములో నియామకం కాబడిన అధ్యక్షులను మరియు సభ్యులను దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ మరియు సహాయ కార్యనిర్వహణాధికారి వారు ముందుగా స్వాగతించారు. అనంతరం అధ్యక్షులుగా నియామకం కాబడిన శ్రీ పి. రమేష్‌నాయుడు ముందుగా ప్రమాణస్వీకారం చేశారు. తరువాత సభ్యులు వరుసగా, శ్రీ ఏ.వి. రమణ, శ్రీమతి బి. రవణమ్మ, శ్రీ జి. లక్ష్మీశ్వరి, శ్రీమతి కె. కాంతివర్ధిని, శ్రీ ఎస్. పిచ్చయ్య, శ్రీ జె. రేఖాగౌడ్, శ్రీ ఎ. అనిల్‌కుమార్, శ్రీ డి. వెంకటేశ్వర్లు, శ్రీ బి. వెంకటసుబ్బారావు, శ్రీ సి.హెచ్. కాశీనాథ్, శ్రీ యం. మురళీధర్, శ్రీమతి యు. సుబ్బలక్ష్మీ, శ్రీమతి పి.యు. శివమ్మ, శ్రీమతి జి.శ్రీదేవివారి చేత అసిస్టెంట్ కమీషనర్ మరియు సహాయ కార్యనిర్వహణాధికారి వారు ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా ధర్మకర్తలమండలిలో ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించబడిన పలువురు సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి విచ్చేశారు.అనంతరం సభ్యులందరికీ వేదాశీర్వచనముతో పాటు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు మరియు జ్ఞాపిక అందజేయబడ్డాయి. ఈ సత్కార కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి పాల్గొన్నారు. కార్యక్రమములో పలువరు దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ రంగానికి దోచిపెట్టడమెందుకు ?

ఆరోగ్యశ్రీ పేరుతో వేలకోట్లు తగులబెడుతున్న ప్రభుత్వాలు, ప్రజా వైద్యరంగాన్ని పటిష్టం చేసే ఆలోచనలు చేయడం లేదు. వైఎస్ హయంలో ఉమ్మడి ఎపిలో మొదలైన ఈ పథకం ద్వారా ప్రైవేట్ ఆస్పత్రులు బాగుపడుతున్నాయి. ఈ పథకం కింద పెట్టే ఖర్చుతో జిల్లాకో పది ఆస్పత్రులను నిర్మించవచ్చు. కానీ ప్రైవేట్ మాఫియా గుప్పిట్లో ఉన్న ప్రభుత్వాలు ఈ పథకం కోసం తగలేస్తున్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా ఇలాంటిదే. ఈ రెండు పథకాలు రాష్ట్రాల ఖజానాను కొల్లగొడుతున్నాయి. ఇకపోతే ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ కింద వైద్యాన్ని సెకండ్ గ్రేడ్ సిటిజన్ల కింద అందిస్తున్నారు. ఆస్పత్రులకు వెళ్లిన పేషెంట్లకు గౌరవప్రదమైన వైద్యం అందడం లేదు. ఈ పథకం కింద వచ్చే వారికి బిల్లులో మదింపు చేసి ఎక్కువ చూపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే వీరిని నాసిరకం మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు.

ప్రత్యేక వార్డులు, ప్రత్యేకంగా ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. దీనిపై ఎవ్వరు కూడా అడగడం లేదు. డబ్బులు తీసుకోవడంలో ఏ మాత్రం తగ్గని ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు, వైద్య చికిత్సలో మాత్రం డబ్బులున్న వారికి ఓ రకంగా, ఆరోగ్యశ్రీ కింద వచ్చే పేషెంట్‌లను మరోరకంగా ట్రీట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రాల్లో వైద్యరంగాన్ని బలోపేతం చేయాల్సింది. జనాభాకు తగ్గట్లుగా ఆస్పత్రులను నిర్మించి, ఆరోగ్యశ్రీ భారాన్ని తగ్గించాల్సిన అసవరం ఉంది. ఈ డబ్బులతో వందలాది ఆస్పత్రుల నిర్మాణం చేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను త్వరగా పూర్తి చేయాలి. ప్రైవేట్‌ను మంచి ఆస్పత్రులను అభివృద్ధి చేయాలి. ఎపిలో పిపిపి కింద ఆస్పత్రుల నిర్మాణం చేపట్టడం మంచి పరిణామం. వైద్య కళాశాలలను, ఆస్పత్రులను ఇదే తరహా అభివృద్ధి చేయాల్సిందే. దీనిపై నిజాలు తెలియకుండా విపక్ష వైసిపి నేతలు, దాని అధినేత జగన్ చేస్తున్న విమర్శల్లో అర్థం లేదు.ప్రభుత్వపరంగా వైద్య కళాశాలల ఏర్పాటుకు కేంద్రం నుంచి అనుమతులు తెస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం పేరిట ప్రైవేటుపరం చేస్తోందని వైసీపీ కొన్ని రోజులుగా విమర్శలు చేస్తోంది. పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారని విమర్శలు కురిపిస్తోంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు కావలసిన వైద్య కళాశాలలను ప్రభుత్వ, ప్రైవేటు మోడల్‌లో నిర్మించాలన్న నిర్ణయం తీసుకునే ముందు అందుకు గల కారణాలను వివరించి ఉంటే ఈ పంచాయితీ వచ్చేది కాదు. నిజానికి వైద్య కళాశాలలు అందుబాటులో లేకపోవడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏటా వేలాదిమంది విద్యార్థులు కోట్లాది రూపాయలను విదేశాలకు తగలేస్తున్నారు. అలా కాకుండా ఇక్కడే నాణ్యమైన వైద్యవిద్యను అందించగలిగితే డబ్బు వృధాకాదు. అంతేకాకుండా వాటికి అనుబంధంగా ఆస్పత్రులను బలోపేతం చేయాల్సి ఉంది. ఫ్యాకల్టీని, వైద్యులను కూడా సిద్ధం చేసుకోవాలి. ఈ రకమైన ప్రయత్నాలు కూడా ప్రత్యామ్నాయంగా సాగాలి. వైద్య విద్యను బోధించే సిబ్బందిని సమకూర్చుకోకుండా కళాశాలలను ఏర్పాటు చేయడం సమర్థనీయం కూడా కాదు. సంక్షేమం పేరిట దుబారా ఖర్చు చేస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విద్యా,వైద్యరంగాలను బలోపేతం చేసేందుకు అధిక నిధులను వెచ్చించాలి.. బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వాలు భారీగా ఖర్చు చేస్తున్నప్పటికీ ప్రజలు ప్రైవేటు రంగం వైపే ఆకర్షితులవుతున్నారు. దీనిని కూడా ప్రభుత్వాలు అధ్యయనం చేయాలి. ప్రైవేటు రంగంలోని ఆస్పత్రుల్లో వైద్యంపైనే ప్రజలు మక్కువ పడుతున్నారు. గాంధ్ర, ఉస్మానియా, వరంగల్ ఎంజిఎం లాంటి ఆస్పత్రలకు వెళ్లాలనుకోవడం లేదు. గుంటూరు, విజయవాడ, తిరుపతిల్లో కూడా ఇలాంటి దుస్థితి ఉంది. ఈ ఆస్పత్రులను ముందుగా బలోపేతం చేయాలి. ప్రవైట్ ఆస్పత్రలుకు పోటీగా అన్నిరకాల వైద్యసేవలు, వైద్య సర్వీసులను అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రైవేట్ గుత్తాధిపత్యానికి తావు లేకుండా చేయగలిగితే పోటీతత్వం వల్ల ప్రజలకు మేలే జరుగుతుంది. విద్యా రంగంలో కూడా పోటీతత్వం పెరిగింది. తమ పిల్లలను పేరొందిన ప్రైవేటు విద్యా సంస్థల్లో చేర్చడానికే ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు బడుగు బలహీన వర్గాల పిల్లలకే పరిమితం అవుతున్నాయి. నిజానికి ప్రైవేటు రంగంలోని పాఠశాలల్లో ఇరుకు గదుల్లో చదువు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు విశాలమైన క్రీడా మైదానాలు కూడా ఉన్నా ఆసక్తి కనిపించడం లేదు. అధిక జీతాలతో ఉపాధ్యాయులను నియమిస్తున్నా..కూడా ఫలితం కానరావడం లేదు. ఈ క్రమంలో ప్రైవేట్‌లో చదివే విద్యార్థులకు ఇంజనీరింగ్‌లో ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వడం న్యాయనం కాదు. దీనిపై ప్రభుత్వాలు ఆలోచనలు చేయాలి. విద్య, వైద్య రంగాలపై వేల కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ ఫలితం మాత్రం అంతంత మాత్రంగానే ఉంటోంది. అంటే సక్రమంగా నిధుల వెచ్చింపు జరగడం లేదని గుర్తించాలి. అరకొర సౌకర్యాలే ఉన్నప్పటికీ ప్రైవేటు విద్యా సంస్థల వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారు. మెరుగైన విద్య, వైద్యం ఇతర సౌకర్యాల కోసం ప్రభుత్వాలు తమ ప్రాధాన్యం పెంచాలి. విద్య, వైద్య రంగాలలో కూడా ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు రంగంతో పోటీ పడేలా చేయాలి. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం పోతోందనడానికి ప్రైవేట్ పోటీ పెరగడమే. ప్రభుత్వ రంగంలో ఆస్పత్రులను తీర్చిదిద్దితే ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు అవసరం ఉండదు. ప్రభుత్వ విద్యా,వైద్యరంగంలో జవాబుదారీతనం కూడా తీసుకుని రావాలి. వీటిపై అజమాయిషీ కూడా పెంచాలి. అరకొర సౌకర్యాలు ఉన్న ప్రైవేటు ఆస్పత్రులు కూడా బాగానే నడుస్తున్నాయి. అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రులు ప్రజల్లో విశ్వాసం కల్పించలేకపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం సిబ్బందిలో జవాబుదారీతనం లేకపోవడమే. ఆస్పత్రులైనా, కళాశాలలైనా నిపుణులైన ఫ్యాకల్టీ ఉన్నప్పుడే వాటిపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది. పేరొందిన డాక్టర్లతోనే వైద్యం చేయించుకోవాలని ఎవరైనా కోరుకుంటారు. అలానే సరైన ఫ్యాకల్టీ ఉన్న వైద్య కళాశాలల్లో చేరడానికే విద్యార్థులు ఆసక్తి చూపుతారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన ఫీజుల చెల్లింపు పథకం ఫలితంగా ఇంజనీరింగ్ కళాశాలలు పుట్టగొడుగుల్లా ఏర్పడ్డాయి. ఫలితంగా రెండు రకాలుగా నష్టం జరిగింది. ఇంజనీరింగ్ విద్య నాణ్యత దెబ్బతింది. ఆయా కళాశాలలు మూతపడ్డాయి. నాణ్యతలేని ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన వేల, లక్షల మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు నిరుద్యోగులుగా మన కళ్ల ముందే కనిపిస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యతో పోలిస్తే వైద్య విద్యలో ఫ్యాకల్టీ ప్రాధాన్యం అధికంగా ఉంటుంది. ఇదే విషయాన్ని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నారు. దీనిని సాకారం చేయాల్సి ఉంది.

ఉత్తేజిత దినపత్రిక


# కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ నిధులను దారిమళ్లించే ప్రయత్నం చేయడం దారుణం

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మికులకు 13 గంటల పని విధానాన్ని రద్దు చేయాలి

### ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి




ఎమ్మిగనూరు అక్టోబర్ 16 సోమవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 13 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులు అనేక సంవత్సరాలు సుదీర్ఘకాలం పోరాడు సాధించుకున్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డును యధావిధిగా కొనసాగించాలని ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ నిధులను దారిమళ్లించాలని ప్రయత్నాలు చేయడం దారుణమన్నారు.సోమవారం నాడు (ఐ.ఎఫ్.టి.యు)అనుబంధ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి గారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో లక్షలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన13 గంటల పనివిధానం రద్దు చేసి, 8 గంటల పనివిధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డులో ఉన్నా లేకున్నా తక్షణమే సంక్షేమ బోర్డు నుండి పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని తెలిపారు. సహజ మరణం చెందిన కార్మికుడికి ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు . సంక్షేమ బోర్డులో చేరిన ప్రతి కార్మికునికి బ్రతికున్నంత కాలం వరకు కొనసాగించాలని డిమాండ్ చేశారు . మహిళా కార్మికులకు ప్రసూతి అలవెన్స్ కింద 50వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . సంక్షేమ బోర్డు నుండి కార్మికులకు ఇచ్చిన కార్డు ద్వారా కుటుంబానికి ఉచిత వైద్యం అందించాలని కోరారు సంక్షేమ బోర్డు నుండి భవన నిర్మాణ కార్మికుల కుటుంబంలో పిల్లలకు బీహార్ రాష్ట్ర తరహాలో కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి ప్రతినెల వృద్యాప పింఛన్ ఇవ్వాలని కోరారు .ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న, ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు బాబు,డివిజన్ నాయకులు మల్లికార్జున ,వీరేశ్,వీరా రెడ్డి,రాజేంద్ర,బజారప్ప,రూపేష్,హరి,సోమప్ప,ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి శ్రీ కోదండరామస్వామివారికి వైభవంగా పవిత్ర సమర్పణ

తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి, అక్టోబర్ 13.



చంద్రగిరి శ్రీ కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం పవిత్ర సమర్పణ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి కొలువు నిర్వహించారు. అనంతరం సీతాలక్ష్మణ సమేత శ్రీరాములవారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ ద్వార పూజ, కుంభారాధన, హెూమం, లఘు పూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి యాగశాలలో పవిత్రమాలలకు ఉపచారాలు నిర్వహించి ప్రదక్షిణగా సన్నిధికి వేంచేపు చేశారు. అనంతరం మూలవర్లకు, ఉత్సవర్లకు, 12 మంది ఆళ్వార్లు, శ్రీ భక్త ఆంజనేయస్వామివారు, శ్రీ విష్వక్సేనులవారికి, శ్రీ గరుడాళ్వార్‌కు, యాగశాలలోని హెూమగుండాలకు, బలిపీఠానికి, ధ్వజస్తంభానికి, విమానగోపురానికి పవిత్రాలు సమర్పించారు. సాయంత్రం 6 గంటల నుండి ఆలయంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ శ్రీ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ముని హరిబాబు, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆకస్మిక పర్మిట్ రూములను తనిఖీ.. ఎస్సై జఫ్రూల్లా



ఉత్తేజిత ప్రతినిధి.. నందికొట్కూర్ అక్టోబర్.13

నంద్యాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి యస్. రవి కుమార్ ఆదేశాల మేరకు సోమవారం నందికొట్కూరు పట్టణంలోని ఐదు బ్రాందీ షాపులు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందనీ ఎస్సై జఫ్రుల్లా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం షాపులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యాపారం నిర్వహించడం జరుగుతుందనీ, సదరు షాపులను, పర్మిట్ రూములను తనిఖీ చేయడం అయినది.పర్మిట్ రూముల నందు మద్యం సేవించుటకు ప్రభుత్వ అనుమతి తీసుకోవడం జరిగింది. పర్మిట్ రూమ్ లైసెన్స్ ఫీజు కట్టి, మద్యం వినియోగదారులు సేవించుటకు వీలుగా ఉన్నది,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు రూల్స్ కి విరుద్ధంగా గాని నడపడం లేదన్నారు.

ఈ తనిఖీలలో కృప వర కుమారి, శ్వేతా రాణి పాల్గొన్నారు.

# భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనను విజయవంతం చేద్దాం.



## రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి.

ఉత్తేజిత ప్రతినిధి. నందికొట్కూరు: అక్టోబర్ 13

నంద్యాల జిల్లాలో ఈ నెల 16 వ తేదీ గురువారం భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పర్యటనను విజయవంతం చేద్దామని ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి కోరారు. సోమవారం నందికొట్కూరు మార్కెట్ యార్డు లో చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన టీడీపీ మండల కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అష్టాదశ శక్తి పీఠం, ద్వాదశ జ్యోతిర్లింగం రెండూ ఒకేచోట ఉంటూ భూమికి నాభిలా భకైలాసంగా విరాజిల్లుతూ నిత్య పూజలు అందుకుంటూ రాష్ట్రంలోనే రెండవ ప్రముఖ పుణ్య క్షేత్రంగా నంద్యాల జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలానికి భారత ప్రధానమంత్రి రావడం ఎంతో శుభపరిణామమనీ, రాయలసీమ అభివృద్ధికి ప్రధానమంత్రి పర్యటన ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

శ్రీశైల శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రత్యేక పూజలు, దర్శనం అనంతరం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం నన్నూరు వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు లబ్ధి చేకూరే అంశం, రాయలసీమ అందులో నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధిపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రసంగించనున్నారని తెలిపారు.ఈ బహిరంగ సభ సుమారు 4 లక్షలకు పైగా ప్రజలతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. రాయలసీమ, ఉమ్మడి కర్నూలు జిల్లా, ముఖ్యంగా నంద్యాల జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో తరలివచ్చి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు దేవళ్ళ మురళీ,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ మండల కన్వీనర్లు మాండ్ర సురేంద్రనాధ్ రెడ్డి, పలు చాని మహేశ్వర రెడ్డి, గుంద్రెడ్డి మోహన్ రెడ్డి, లింగస్వామి గౌడు, కాతా రమేష్ రెడ్డి, పుల్యాల రాజశేఖర్ రెడ్డి, గిరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదల పాలిట సంజీవిని సీఎంఆర్ఎఫ్..!

### సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం... మాండ్ర చెక్కుల పంపిణీ చేసిన మండల కన్వీనర్లు

నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి అక్టోబర్ 13 -:



అనారోగ్యం బారిన పడిన నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం అని నందికొట్కూరు టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సూరిబాబు ( సురేంద్రనాథ్ రెడ్డి ) కొత్తపల్లి టిడిపి మండల కన్వీనర్ లింగ సామి గౌడ్ లు అన్నారు. సోమవారం నందికొట్కూరు మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో కొత్తపల్లి మండల పరిధిలోని దుద్యాల, నాగంపల్లి, శివపురం గ్రామాలకు చెందిన బూస రామసీతమ్మ 51,310/- రూపాయలు, ఎదురుపాడు శివలక్ష్మి 76,385/- రూపాయలుఅవస్థల జనార్ధన్ గౌడ్ (డెత్) 42,812/- రూపాయలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు టిడిపి మండల కన్వీనర్ల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నారపురెడ్డి, బాధిత కుటుంబాలు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమిగనూరు రైతుల ఆందోళన ఎల్ ఎల్ సి నీటి సరఫరాపై వెంటనే అధికారిక ప్రకటన చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ డిమాండ్ చేయడం జరిగింది.




కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి

ఎమిగనూరు, అక్టోబర్ 13: సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ , నియోజకవర్గ స్థాయి నాయకులు కేఆర్ మురహరి రెడ్డి , రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరూపాక్షి రెడ్డి ఎమిగనూరు నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి పట్టణ రైతు విభాగ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ డి నజీర్ అహమ్మద్ తదితరులు మీడియాతో మాట్లాడుతూ ఎమిగనూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎమిగనూరు నియోజకవర్గ రైతులు జీవనాధారమైన ఎల్ ఎల్ సి నీటి సరఫరా విషయంలో తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రైతులకు నీరు ఎప్పుడు, ఎంతకాలం పాటు అందించనుందో స్పష్టం చేయకపోవడంతో పంట కాలం సంసిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులు తీవ్ర అస్థిరతలో ఉన్నారు.బి లిగత కొద్దినెలలుగా జరిగిన అకాల వర్షాలు, అనావృష్టి కారణంగా పలు పంటలు పూర్తిగా నష్టపోయాయి. ఎరువులు, విత్తనాలు, కూలీ ఖర్చులు పెట్టి రైతులు పెట్టుబడి చేసిన డబ్బు మొత్తం వృథా అయ్యింది. కొంతమంది రైతులు రకరకాల అప్పులు తీసుకొని వ్యవసాయం చేస్తున్న నేపథ్యంలో నష్టపోయిన పంటలతో పాటు అప్పుల భారమూ కిందపడేసే విధంగా ముంచొచ్చిందని పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రభుత్వం నీటి పంపిణీ విషయమై స్పష్టమైన నిర్ణయం ప్రకటించకపోవడం రైతుల ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయేలా చేసిందని వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యానించారు.ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమంపై పెద్ద వాగ్దానాలు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చలేదని విమర్శించారు.17 నెలలుగా అధికారంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం రైతుల సమస్యల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు.స్థానిక టిడిపి కూటమి ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఎన్నికల ముందు 'గురు రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు' పూర్తి చేసి రైతులకు సమృద్ధిగా నీరు అందిస్తానని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటి వరకు ఆ ప్రాజెక్టు నుండి ఒక్క చుక్క నీరు కూడా రైతులకు అందలేదని నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గురు రాఘవేంద్ర ప్రాజెక్టు ప్రస్తుతం నిధుల కొరతతో నిలిచిపోయిందని, ఎమ్మెల్యే నిధులు తెప్పించడంలో విఫలమయ్యారని, దీంతో రైతులు దయనీయ స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. రైతులు కష్టాల్లో ఉన్నా ఎమ్మెల్యే నుంచి సహాయం లేకపోవడం, స్పందన లేకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.

బిప్రస్తుత పరిస్థితుల్లో రైతులు తిరిగి పంటలు వేయాలంటే ప్రభుత్వ హామీ, నీటి అందుబాటు అనే నమ్మకం కావాలి. ఎల్ఎల్సీ నీరు సరిపడకుంటే తుంగభద్రా ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేసే విషయం పై కూడా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని కోరారు రైతుల పట్ల ప్రభుత్వం చూపుతున్న ఈ నిర్వీర్య ధోరణి కొనసాగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతులతో కలిసి విస్తృత స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలో రైతులకు భద్రత కల్పించడానికి అనేక చరిత్రాత్మక చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు. అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పంటను ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేసి, ప్రభుత్వమే రైతుల తరఫున బీమా చెల్లించడం, ప్రకృతి విపత్తుల సమయంలో రైతులకు తక్షణ సాయం అందించడం వంటి వ్యవస్థను అమలు చేసారని చెప్పారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ పద్ధతులన్నీ నిలిపివేసి రైతులను తిరిగి అనిశ్చితిలోకి నెట్టేసిందని విచారించారు.ఎమిగనూరు, నందవరం, గోనెగండ్ల మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, రైతులకు తగిన పరిహారం, బీమా, మరియు సాగునీరు సంబంధిత ప్రణాళికలను తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు రోడ్డుపై నష్టపోయిన పంటలను పారేయాల్సిన దుస్థితి వచ్చినా ప్రభుత్వం స్పందించకపోవడం ఆవేదన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, రైతులు, సభ్యులు, కార్యకర్తలు, సాధారణ రైతులకు “నీరు ఇవ్వాలి రైతును కాపాడాలి” అని నినాదాలు చేస్తూ, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు

## కాల్వబుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవంలో



:ఎమ్మెల్యేలు, టిడిపి ఇంచార్జ్, జిల్లా అధ్యక్షులు, ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి డైరెక్టర్

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 13:

ఓరకల్లు మండలంలోని, కాల్వబుగ్గ గ్రామంలో ఉన్న కాల్వబుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి నియామక ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యేలు, టిడిపి నాయకులతో కలిసి ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్- జి.నాగముని పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పాణ్యం నియోజవర్గంఎమ్మెల్యే-గౌరు.చరిత రెడ్డి సమక్షంలో కాల్వబుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, పాలకమండలి సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు.చరితారెడ్డి, నందికొట్కూరు నియోజవర్గ టిడిపి ఇన్చార్జి గౌరు. వెంకటరెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల.రాజశేఖర్, ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి చైర్మన్-జి.నాగముని, కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్- పెరుగు.పురుషోత్తం రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, ప్రభాకర్ యాదవ్, పార్వతమ్మ, తదితర నాయకుల సమక్షంలో చైర్మన్, పాలకమండలి సభ్యులు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా, నియోజవర్గ,మండల నాయకులు, వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు బుగ్గరామేశ్వర స్వామి దేవస్థానం ప్రమాణస్వీకారంలో పెద్ద సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయడం జరిగింది.

# చేపలను మింగుతున్న కాలుష్యం !



పరిశ్రమల కాలుష్యం నదులను, చెరువులను, చివరకు సముద్రాన్ని కూడా కలుషితం చేస్తోంది. మన జీవితాలు ఏమయితేనేమీ అన్న ధోరణిలో పరిశ్రమల యజమానులు కాలుష్యాన్ని విచ్చలవిడిగా వెదజల్లుతున్నారు. ఒకప్పుడు పటాన్ చెరువు కాలుష్యంపే ఏళ్లుగా పోరాటాలు జరిగాయి. తరవాత ఎల్‌బినగర్ సిరిస్ కంపెనీ కాలుష్యంపైనా పోరాటాలు సాగాయి. హుస్సేన్ సాగర్ కాలుష్యం అలాగే ఉండిపోయింది. కొబ్బరినీళ్లలా హుస్సేన్ సాగర్ నీళ్లను చేస్తానన్న కెసిఆర్ కూడా పట్టించుకోలేదు. ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరించినా అడుగులు పడడం లేదు. ఇప్పుడు ఉప్పాడ కాలుష్యం పై మత్స్యకారులు పోరాటం చేస్తున్నారు. దీనిపై డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ గట్టిగానే స్పందించారు. అయితే ఆయన పట్టుదల ఎంతవరకు అన్నది తేలాల్సి ఉంది. పట్టుదలతో కాలుష్యాన్ని అరికట్టగలిగితే చిరస్థాయిగా నిలిచిపోతారు. సముద్రాన్ని కాపాడుకున్నవారం అవుతాం. అలాగే విశాఖలో సముద్రజలాల కాలుష్యం కూడా ఇంతకుమించి ఉంది. వీటిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై కాలుష్య నియతం÷-రణ అధికారులతో పవన్ కళ్యాణ్ చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట..మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కళ్యాణ్ తెలుసు కున్నారు. దీనిపై ఎలాంటి అడుగులు వేస్తారన్నది ఇప్పుడు అందరి దృష్టి ఉంది. నిజానికి ఉప్పాడ తీరంలో ఉంటున్న వారంతా సముద్రాన్నే నమ్ముకుని చేపల వేట ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్న మత్స్యకారులు. ఏళ్ల తరబడి వేటే ఆధారంగా జీవిస్తున్నారు. వీరి ఉపాధికి ఫార్మా కంపెనీలు గండి కొడుతున్నాయి. ఈ పరిశ్రమల వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడంతో చేపల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడుతోంది. కాకినాడ జిల్లా కెఎస్ఇజడ్ పరిధిలో లైఫిజ్, అరబిందో ఫార్మా కంపెనీల నుంచి వచ్చే వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెట్టేందుకు యు.కొత్తపల్లి మండలంలో కోనపాపపేట, తొండంగి మండలం పెరుమల్లపురం మధ్యలో మూడు కిలోమీటర్ల పొడవున భారీ పైపు లైన్‌ను రెండేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. దీనిద్వారా ఫార్మా వ్యర్థాలు, విషపూరిత జలాలను శుద్ధి చేయకుండా సముద్రంలోకి నేరుగా విడుదల చేస్తున్నారు. అరబిందో పరిశ్రమ నుంచి కూడా భారీ పైపులైను ద్వారా వ్యర్థాలను సముద్రంలోకి విడిచి పెడుతున్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం చేపల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. నిర్వహణ ఖర్చులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ఫార్మా కంపెనీలు, తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న హేచరీల ద్వారా రసాయనిక జలాలు, ఇతర వ్యర్థాలు సముద్రంలోకి వదిలేస్తున్నారు. దీనివల్ల చేపలు దూరంగా వెళ్లిపోయాయి. కొన్ని చేపలు చనిపోతున్నాయి. పరిశ్రమల కాలుష్యంపై వైసిపి హయాం నుంచీ పోరాటం చేస్తున్నారు.. ఎవరూ పట్టించుకోవట్లేదు. ప్రభుత్వం మారిన తర్వాతైనా న్యాయం జరుగుతుందని ఆశించారు. వ్యర్థాలను శుద్ధి చేసిన తర్వాతే వ్యర్థాలను సముద్రంలోకి వదలాలని కోరుతున్నారు. యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ నుంచి తొండంగి మండలం అద్దారిపేట వరకు సుమారు 32 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉంది. ఈ రెండు మండలాల్లో 18 గ్రామాలకు చెందిన దాదాపు 50 వేల మంది మత్స్యకారులు చేపల వేటే ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. ఫార్మా కంపెనీల వ్యర్థాల వల్ల చేపలు చనిపోతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. మూడేళ్ల నుంచి చేపల ఉత్పత్తి తగ్గిపోయిందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో చిన్నబోటుపై వేటకు వెళ్తే రోజుకు రూ.5 వేల నుంచి రూ.8 వేల విలువైన మత్స్య సంపద దొరికేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని చెబుతున్నారు. ఒక్కసారి వేటకు వెళ్తే చిన్నబోటుకు రూ.2 వేలు, పెద్ద బోటుకు రూ.25 వేల నుంచి రూ.30వేల వరకూ ఆయిల్‌కు ఖర్చవుతుందని తెలిపారు. పెద్ద బోట్లలో 12 మంది వరకూ వేటకు వెళ్తారని, 15 రోజుల వరకూ సముద్రం లోనే ఉండాల్సి ఉంటుందన్నారు. ఆయిల్, ఐస్, ఇతర నిర్వహణకు మొత్తంగా రూ.1.50 లక్షల వరకూ ఖర్చు అవుతుందని తెలిపారు. ఖర్చులుపోనూ గతంలో రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ఆదాయం సమకూరేదని, ప్రస్తుతం చేపలు దొరక్కపోవడంతో ఖర్చులు కూడా రావట్లేదని ఉప్పాడ మత్స్యకారులు తెలిపారు.గత జగన్ ప్రభుత్వ హయాం నుంచి ఈ సమస్యల పరిష్కారం కోసం మత్స్యకారులు ఆందోళనలు సాగిస్తున్నారు. మత్స్యకారులు గతేడాది ఏప్రిల్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. బీచ్ రోడ్డుని పూర్తిగా నిర్బంధించి పది రోజులపాటు నిరసన గళాన్ని వినిపించారు. ఎన్నికల కోడ్‌తో ఆందోళన విరమించారు. ఎన్నికల సమయంలో ఉప్పాడలో నిర్వహించిన బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాట్లాడారు. కాలుష్య పరిశ్రమలను నిలిపేస్తామని హామీ ఇచ్చారు. ఆయన డిప్యూటీ సిఎం అయినప్పటికీ హామీ అమలు కాలేదు. దీంతో, మత్స్యకారులు మళ్లీ ఆందోళనబాట పట్టారు. వేల సంఖ్యలో ఉప్పాడ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ స్పందించి ఇటీవలే వారితో చర్చించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి

వంద రోజుల సమయం కావాలని కోరారు. న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీ ఎంతవరకు అమలవుతుందో చూడాలి. అయితే వెంటనే అధికారులతో సమస్యపై చర్చించడంతో కొంత ఆశ చిగురిస్తోంది.



# నకిలీ మద్యం పాలసీ సూత్ర దారులను అరెస్ట్ చేయాలి

**నకిలీ మద్యం తయారి వెనక ఉన్న బడా బాబులను కటకటాల్లో పెట్టాలి..**

**ప్రజల పక్షాన మా వైఎస్ఆర్సీపీ అండగా ఉంటుంది**

**మద్యం పాలసీని వెనుక టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉన్నారు...!డా"సుదీర్ దారా**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 13:**



తెలుగుదేశం పార్టీ నకిలీ మద్యం విధానాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సీపీ సమన్వయ కర్త డా"సుదీర్ దారా ఆధ్వర్యంలో నందుకొట్కూరు పట్టణంలోని పాతబస్టాండ్ నుండి ర్యాలీగా వల్లభాయ్ పటేల్,డా"బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించి ప్రభుత్వ నకిలీ మద్యం పాలసీని ఎండగడుతూ సీఎం డౌన్ డౌన్ అంటూ నకిలీ మద్యం పాత్రధారులను అరెస్ట్ చేయలాని డిమాండ్ చేస్తూ ర్యాలీగా నందికొట్కూరు ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీ చేసి ఎక్సైజ్ కార్యాలయం ముందు బైఠాయించినిరసన తెలిపి తెలిపిన ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సమన్వయ కర్త డా"సుదీర్ దారా మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమలాగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో కూడా తయారుచేసి ప్రజల ప్రాణాలని బలితీసుకుంటుందని అన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక వాళ్ళ ఎమ్మెల్యేలు, ఎంపీ లే నకిలీ మద్యం తయారు చేసి అమ్మడంలో కీలక పాత్ర దారులుగా సగం మంది ఎమ్మెల్యేలుఉన్నారు తెలిపారు.ఈ నకిలీ మద్యం విధానాన్ని అరికట్టి నకిలీ పాత్ర దారులను అరెస్ట్ చేయాలని లేక పోతే మా వైఎస్ఆర్సీపీ పార్టీ ప్రజల తరపున పోరాటం ఇంకా ఉధృతం చేస్తామని టీడీపీ ప్రభుత్వన్నీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు,ఎంపీటీసీలు, సర్పంచ్ లు,వైసీపీ అనుబంధం విభాగ నేతకు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూరన్ ఆత్మహత్యలో దర్యాప్తు ముమ్మరం

**రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాను తప్పించిన ప్రభుత్వం**

చండీఘడ్: హరియాణాలోని సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య కేసుకు సంబంధించి అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఐపిఎస్ అధికారి ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాపై అధికారులు వేటు వేశారు. పూరన్ ఆత్మహత్యకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో హరియాణా పోలీస్ డైరెక్టర్ శత్రుజీత్ సింగ్ కపూర్‌తో పాటు రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాల పేర్లను చేర్చాలంటూ ఆయన భార్య సీనియర్ ఐఏఎస్ అధికారి అమ్నీత్ కుమార్ డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే ఎస్పీని పదవి నుంచి తొలగిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా.. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ అమ్నీత్ కుమార్‌కు లేఖ రాశారు. ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకోవడం తనను షాక్‌కు గురిచేసిందని.. ఎంతో బాధ కలిగించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయం కోసం మీరు చేస్తున్న పోరాటానికి కోట్లాది మంది భారతీయులు అండగా ఉన్నారంటూ ఆమె రాసుకొచ్చారు. 52 ఏళ్ల పూరన్ కుమార్ స్వరాష్ట్రం ఆంధ్రప్రదేశ్. మంగళవారం చండీగఢ్‌లోని తన నివాసంలో ఆయన రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీస్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు, ఇతర అధికారులు ఈ కేసులో నిందితులుగా ఉండటంతో తాను ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అమ్నీత్ కుమార్ ఆరోపించారు. దీనిపై పోలీసులు ఎఫ్ఐఆర్ ÷ల్ చేయగా.. అది అసంతృప్తిగా ఉందని, నిందితులందరి పేర్లు చేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.

# మరింత పెరిగిన బంగారం ధరలు



హైదరాబాద్:బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1, 24, 260కు చేరుకుంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 13, 900కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 24, 410కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 14, 050కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా పరుగులు తీస్తోంది. నిన్నటితో పోల్చుకుంటే ఈ రోజు కిలో వెండి ఏకంగా 3000 రూపాయలు పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర 1, 87, 000కు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో వెండి ధర రూ. 1, 77, 000గా ఉంది. ఈ ఏడాది చివరి నాటికి కిలో వెండి ధర రెండు లక్షల రూపాయలకు చేరుకుంటుందని నిపుణులు అంచనా వేశారు. అయితే ప్రస్తుతం సిల్వర్ వేగం చూస్తుంటే అంత సమయం పట్టేలా కనిపించడం లేదు.

# గాంధీపై అనుచిత వ్యాఖ్యలు

## నటుడు శ్రీకాంత్‌పై ఎమ్మెల్సీ ఫిర్యాదు

హైదరాబాద్: జాతిపిత మహాత్మాగాంధీపై సినీ నటుడు శ్రీకాంత్ భరత్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలపై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో శ్రీకాంత్ భరత్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ శనివారం బషీర్ బాగ్ సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బల్మూర్ వెంకట్ మీడియాతో మాట్లాడారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన శ్రీకాంత్ భరత్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వాక్ స్వాతంత్రం పేరిట హద్దులు మీరి కొంతమంది మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. శ్రీకాంత్ భరత్ వ్యాఖ్యలపై సినీ ఇండస్ట్రీ పెద్దలు స్పందించాలని కోరారు. త్వరలో మా అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు మంచుని కలిసి శ్రీకాంత్ భరత్ సభ్యత్వం రద్దు చేయాలని కోరుతామని పేర్కొన్నారు.

# ఆ ..ఆటో డ్రైవర్ కోటీశ్వరుడు

**సోషల్ మీడియా పోస్ట్‌తో షాక్**



బెంగుళూరు: సాధారణ ఆటో డ్రైవర్ కోట్లకు పడగలెత్తిన విషయం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఒక ఆటో డ్రైవర్ మహా అయితే రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు సంపాదిస్తుంటాడు. ఇక కొన్నిసార్లు ప్యాసింజర్లు లేకపోతే ఆటోవాలా వరిస్థితి అంతంతే. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితుల్లో రోజంతా కష్టపడుతూ కుటుంబాన్ని అతికష్టం మీద పోషిస్తుంటారు. ట్రాఫిక్‌లో నానా అవస్థలు పడుతూ, ప్యాసింజర్ల కోసం ఆరాటపడడడంలోనే రోజంతా గడిచిపోతుంది. ఇంటి ఖర్చులు, అప్పులు పోనూ చేతికి మిగిలేది అంతంతే. ఇక తెలుగు రాష్టాల్లో అయితే చెప్పనక్కర్లేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలైనప్పటి నుంచి ఆటో నడుపుకునే వారి పరిస్థితి మరింత దిగజారింది. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి ఎన్నో సార్లు మొరపెట్టుకున్నారు. ఇదిలా ఉంటే.. ఆటోలో ప్రయాణిస్తున్న ఓ ప్యాసింజర్‌కు వినూత్న అనుభవం ఎదురైంది. కార్పొరేట్ మేనేజర్ కంటే ఎక్కువగా ఆటో డ్రైవర్ డబ్బులు సంపాదిస్తున్నాడని తెలిసి ఒక్కసారిగా అవాక్కయ్యాడు. కర్ణాటక రాజధాని బెంగుళూరుకు చెందిన ఆకాష్ ఆనందానీ అనే వ్యక్తి ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పోస్ట్ చూసి షాక్ తింటున్న యూజర్లు షేర్ చేయడంతో అది కాస్త వైరల్‌గా మారింది. ఆఫీస్ పనికోసం వెళ్తున్న ఆకాష్ ఆనందానీ, ఆటోలో బయల్దేరాడు. ఆటోవాలా పక్కన కూర్చొని ఆటో నడుపుతుండగా అతని చేతికున్న యాపిల్ వాచ్, ఎయిర్ పోడ్స్ చూసి ఒక్కసారిగా షాక్ అయ్యాడు. ఆటో డ్రైవర్‌కి యాపిల్ వాచ్ ఏంటని.. పూర్తి విషయాలు తెలుసుకుందామని అతనిని అడిగాడు. ఆటోడ్రైవర్ సమాధానాలు విని ఆ ప్యాసింజర్ ఒక్కసారిగా అవాక్కయ్యాడు. తనకు రూ.4-5 కోట్ల విలువచేసే రెండు ఇళ్లు ఉన్నాయని, వాటిని అద్దెకు ఇస్తే నెలకు రూ.2-3 లక్షల ఆదాయం వస్తుందని ఆటోవాలా చెప్పుకొచ్చాడు. అంతేకాదు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ కంపెనీలో భారీ పెట్టుబడి సైతం పెట్టినట్లు చెప్పాడు. వారం మొత్తం తాను ఆటో నడపనని.. కేవలం వారాంతంలో మాత్రమే తాను ఆటో నడుపుతానని చెప్పుకొచ్చారు.

ఆటో డ్రైవర్ చెప్పిన విషయాలకు నివ్వెరపోయిన ఆ ప్యాసింజర్.. ఈ విషయాన్ని సొషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అది కాస్త వైరల్ అయింది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికగా సిపిఎం కార్యాలయం

**సిపిఎం పట్టణ కార్యాలయ ప్రారంభంలో గఫూర్**

**కార్పోరేట్ శక్తులకు దాసోహమైన కూటమి, బిజెపి ప్రభుత్వాలు**

కర్నూలు: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా సిపిఎం కార్యాలయం కేంద్రీకృతం కావాలని, ప్రజా పోరాటాలకు అందరూ సంఘటితంగా పోరాడాలని మాజీ ఎమ్మెల్యే ఏంఏ గఫూర్ పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని తేరు బజార్ లోని సిపిఎం పుచ్చలపల్లి సుందరయ్య భవనం కార్యాలయాన్ని ప్రారంభించారు. పార్టీ జెండాను సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు రైతు సంఘ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం పద్మశాలి కళ్యాణ మండపంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భవన ప్రారంభోత్సవ సభ పట్టణ పార్టీ కార్యదర్శి గోవిందు అధ్యక్షతన నిర్వహించారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎం ఏ గఫూర్ మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత్వము, రాష్ట్రంలో తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వము కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందన్నాటంలో ఇటువంటి సందేహం లేదన్నారు. 11 సంవత్సరాల క్రితం దేశంలో తాను ప్రధానమంత్రిని అయితే స్విస్ బ్యాంకులో భారతదేశం రాజకీయ నాయకుల పెట్టుబడిదారుల నల్లధనాన్ని తీసుకువచ్చి ఒక్కొక్క కుటుంబానికి ఒక్కొక్క వ్యక్తికి 15 లక్షల చొప్పున వేస్తానని పేర్కొన్నారని, ఇప్పటికీ నల్లధనం తీసుకురాలేదన్నారు. పెద్ద నోట్లు రద్దు చేసిన సమయంలో దేశంలోని పరిస్థితులు మారుస్తానని దేశ పౌరులకు ఆర్థిక పరిస్థితి మెరుగుపరుస్తానని, ఉద్యోగ కల్పన చేస్తానని ఆరు నెలల సమయం అని చెప్పి లేకపోతే నన్ను ఉరి తీయమని మోడీ పేర్కొన్నారని అన్నారు. అయితే ఐక్యరాజ్యసమితి లెక్కల ప్రకారం భారత దేశ దారిద్యరేఖ దిగువ స్థానాలు 129 వ స్థానంలో భారతదేశం ఉందని, మనకంటే పాకిస్తాన్ రెండు స్థానాలతో 127 స్థానంలో ఉండి మెరుగ్గా ఉందన్నారు. అలాగే శ్రీలంక కూడా మెరుగ్గా ఉందన్నారు. ఇక కొత్తగా జీఎస్టీ ఎత్తివేసామని దీని నుండి ప్రతి కుటుంబానికి పదివేల రూపాయల మిగులు వస్తుందని పేర్కొంటున్నారని, ఎవరి కుటుంబాల్లోనైనా పదివేల మిగులు వచ్చిందని ప్రశ్నించారు. అలాగే దేశవ్యాప్తంగా, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వము జిఎస్టి ఎత్తివేసినట్లు దాని నుండి ప్రజల జీవితంలో మెరుగుదల వచ్చినట్లు సంబరాలు చేసుకుంటున్నాయని జీఎస్టీని అమలు తీసుకువచ్చిందే బిజెపి ప్రభుత్వమని ఇది సిగ్గుచేటు అని, దీని పేరుతో సంబరాలు చేసుకోవడం అనాలోచిత నిర్ణయం అన్నారు. అలాగే దేశంలో 2014 ముందు అధికారంలో రావడానికి రెండు కోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు తీసుకువస్తామన్నారు. ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు ఊడగొట్టి ప్రభుత్వ సెక్టార్ లోని అనేక ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలు ఊడ కొట్టిన ఘనత బిజెపికి దక్కిందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో రాకమలుపు కంటే నిరుద్యోగశాతం దేశంలో విపరీతంగా పెరిగిందన్నారు. ఇక ప్రశ్నించే తత్వం వచ్చినప్పుడు అంతా దేశంలో హిందువులు ముస్లింలు, హిందువులు క్రైస్తవుల మధ్య విభజన తీసుకొచ్చి తన పబ్బం గడుపుతుంది అన్నారు. కావున ప్రజలు ఓటు వేసే సమయంలో ప్రజా సంక్షేమ ని ఎవరు కోరుతారు మతం పేరు మీద అభివృద్ధి లేని పార్టీలకు ఓట్లు వేస్తే నిత్యం సమస్యలతో ఉంటామన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర వర్గ సభ్యులు ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకాకుళం నుండి పుట్టపర్తి వరకు రైతుల భూములను కంపెనీల పేరుతో, సేజ్ పేరుతో సోలార్ కంపెనీలకు అప్పనంగా కట్టబెడుతున్నారని, ఈ విషయంలో రైతులను మభ్యపెడుతున్నారని స్వల్పకాలికంగా రైతులు లబ్ది పొందిన దీర్ఘకాలికంగా నష్టపోతారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము పత్తి దిగుమతులకు సుంకాన్ని ఎత్తివేయడంతో మన ప్రాంతాల్లో పండించిన పత్తి రైతుకు గిట్టుబాటు ధర లేక నష్టాలపాట పట్టారన్నారు. అలాగే గత సంవత్సరం మిర్చి ధర విపరీతంగా పతనం కావడంతో రైతులు అప్పుల పాలయ్యారు అన్నారు. ఈ సంవత్సరం ఉల్లి రైతు గిట్టుబాటు ధర లేకపోవడంతో పొలాల్లోనే ఉల్లిని వదిలేసుకుంటున్నారన్నారు. అలాగే పత్తికొండ ఆస్పరి ప్రాంతాల్లో టమోటా రైతుకు కిలో రెండు రూపాయలు కూడా దక్కడం లేదని, అలాగే రిటైల్ మార్కెట్లో కిలో 15 నుండి 30 రూపాయలు పలుకుతుందన్నారు. ఇవన్నీ నియంత్రించాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరు తినట్లు వ్యవహరిస్తుందన్నారు. అలాగే కర్నూల్ పశ్చిమ ప్రాంతంలో సాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని 2019 ఎన్నికల ముందు జిల్లాలోని పశ్చిమ ప్రాంతం గుండ్రేవుల వేదవతి ఆర్డీఎస్ కుడికాలు శంకుస్థాపన చేశారని మళ్లీ 2024లో అధికారంలో వచ్చి 14 నెలల సమయం కావస్తున్న వాటికోసం ఒక రూపాయి కూడా వెచ్చించలేదన్నారు.

ప్రాజెక్టులు ఈ ప్రాజెక్టులో ఈ ప్రాంత ప్రయోజనాలు ఎన్నికల వాగ్దానాలుగా

ప్రజలకు అందని ద్రాక్షగా మిగులుస్తున్నారన్నారు. కావున ప్రజలు సంఘటితం కావాలన్నారు. అలాగే సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా సీనియర్ నాయకులు బి రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ రైతు సంఘం నాయకులు సి హనుమంతు, సిపిఎం నాయకులు రాముడు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా సాగునీరు తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని ఎన్నికల ముందు పరిష్కరిస్తామని గెలిచిన తర్వాత మర్చిపోతున్నారన్నారు. బతకడానికి సౌకర్యాలు లేక ఆదాయం లేక గ్రామాలను వదిలి వెళు _న్నారని అన్నారు. ఈ ప్రాంతంలో సాగునీటి వనరులను పెంపొందించి , పరిశ్రమ నెలకొల్పి ఉపాధి కల్పించాల్సింది పోయి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు.

# ఈ ప్యాక్, ఆయిల్ అప్లై చేస్తే జుట్టు రాలడం తగ్గుతుంది..



పొడవైన, నల్లని వెంట్రుకలు అంటే అందరికీ ఇష్టమే. కానీ, నేటి కాలంలో చాలా కారణాల వల్ల జుట్టు రాలుతుంది. చిన్న వయసులోనే జుట్టు తెల్లబడడం, రాలిపోవడం వంటి సమస్యలు వస్తున్నాయి. మగవారిలో, ఆడవారిలోనూ ఈ సమస్య కామన్‌గా మారింది. ఈ సమస్యని తగ్గించేందుకు నూనెలు, షాంపూలు మారుస్తుంటారు. అలా కాకుండా కొన్ని ఇంటి చిట్కాలు వాడొచ్చు. అవేంటో తెలుసుకోండి.



ఉల్లిపాయ.. ఉల్లిపాయలో ఎన్నో గొప్ప గుణాలు ఉన్నాయి. అవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. కేవలం ఆరోగ్యానికే కాదు.. అందానికి కూడా ఉల్లిపాయ హెల్ప్ చేస్తుంది. జుట్టు రాలే సమస్యకి ఉల్లి చెక్ పెడుతుంది. అందుకోసం ఏం చేయాలో తెలుసుకోండి. తయారీ విధానం.. ముందుగా మీడియం సైజ్‌లో ఉన్న రెండు ఉల్లిపాయ తొక్క తీసి నాలుగు ముక్కలుగా చేయాలి. వీటిని మిక్సీజార్‌లో వేయాలి. అరగ్లాసు నీరు పోసి పేస్టులా చేయాలి.దీనిని తలకి, స్కాల్ప్, జుట్టు కుదుళ్ళకి అప్లై చేయాలి. వేళ్ళతో బాగా మసాజ్ చేయాలి. అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత కెమికల్స్ లేని సాంపూతో జుట్టుని క్లీన్ చేయండి.







కరివేపాకు.. కరివేపాకులో ఎక్కువగా ప్రోటీన్, బీటా కెరోటిన్స్ ఉంటాయి. ఇవి జుట్టు రాలడాన్ని తగ్గించడంలో కీ రోల్ పోషిస్తాయి. కాబట్టి, వీటిని హెయిర్ ప్యాక్స్, ఆయిల్‌లా ప్రిపేర్ చేసి వాడితే జుట్టు రాలడం తగ్గుతుంది.

ఏం చేయాలంటే.. ముందుగా చిన్న పాన్ తీసుకుని మూడు, నాలుగు టేబుల్ స్పూన్ల కొబ్బరినూనెని వేడి చేయండి. ఆ తర్వాత నూనెలో కరివేపాకు వేసి మరిగించండి.

తర్వాత గ్యాస్ స్టౌ ఆఫ్ చేయాలి. తర్వాత నూనెని చల్లారనివ్వండి.

ఈ నూనెని వడకట్టి తర్వాత జుట్టుకి అప్లై చేయాలి. రెండు చేతులతో మసాజ్ చేయాలి. తర్వాత గంట పాటు అలానే ఉండి మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.

ఉసిరి.. మనందరికీ తెలిసినట్లుగా ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది స్కాల్ప్ రక్త ప్రసరణ పెంచుతుంది. జుట్టు సమస్యల్ని దూరం చేస్తుంది.

ఆయిల్ మసాజ్.. తలస్నానాకి ముందు తలకి కొబ్బరినూనె రాయండి. బాగా జుట్టుని మసాజ్ చేయండి. దీని వల్ల రక్త ప్రసరణ అందుతుంది. దీని కారణంగా వెంట్రుకలకి పోషణ అందుతుంది. దీంతో జుట్టు పెరుగుతుంది. రాలడం తగ్గుతుంది.

# అచ్చు రెస్టారెంట్ దానిలా ఉంటుంది..!

ఈ టిప్స్ ఫాలో అయితే.. మీ కూరల్లో గ్రేవీ చిక్కగా వస్తుంది, అచ్చు రెస్టారెంట్ దానిలా ఉంటుంది..!

రెస్టారెంట్ కర్రీస్.. థిక్ గ్రేవీతో, మంచి కలర్‌తో చూడగానే తినేయాలని అనిపిస్తాయి. ఇంట్లో వండినప్పుడు ఎంత ట్రై చేసినా అలారావు. కొన్నిసార్లైతే.. చిక్కటి గ్రేవీ కోసం ట్రై చేస్తే.. పలుచగా, జారుడుగా వస్తుంటుంది. మన కష్టం అంతా వృథా అయిపోతుంది. కూర వండేప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే.. గ్రేవీ చిక్కగా, టేస్టీగా వస్తుంది.





జీడి పప్పుతో.. పనీర్ గ్రేవీ, కాజూ మసాలా, ఆలూ మసాలా, చికెన్ మసాలా, పన్నీర్ మటర్ మసాల వంటి రిచ్ గ్రేవీ కూరలు వేండేప్పుడు జీడిపప్పు పేస్ట్‌ని ఉపయోగించండి. దీనిలో కొన్ని జీడిపప్పుల్ని వేయించుకొని మెత్తటి పేస్ట్‌లా చేసుకొని కూర ఉడికేప్పుడు తిప్పుతూ మిక్స్ చేసేయండి. ఇది కర్రీ టేస్ట్ కూడా పెంచుతుంది, ఆరోగ్యానికి కూడా మంచిది. జీడిపప్పుకు బదులుగా.. బాదం, గుమ్మడి, నువ్వులు, పల్లీలు కూడా వాడుకోవచ్చు.



పెరుగుతో.. కొన్ని రకాల మసాల కూరల్లో.. పెరుగు, ఫ్రెష్ క్రీమ్‌లను వాడి చిక్కటి గ్రేవీ తీసుకురా వచ్చు. ఒక బౌల్‌లో చిక్కటి పెరుగు తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కూరలో వేసి కలపాలి. కలిపే ముందు గ్యాస్ సిమ్‌లో పెట్టుకుంటే.. పెరుగు తరకలుగా రాకుండా ఉంటుంది. దీనిలో కొద్దిగా మసాలా, కారం వేస్తే గ్రేవి చిక్కగా రుచికరంగా వస్తుంది. పెరుగు కర్రీకి మంచి మైల్డ్ టేస్ట్ తీసుకొస్తుంది.



శనగపిండి కలపొచ్చు.. కూర గ్రేవి చిక్కగా మారడానికి.. రెండు టేబుల్‌స్పూన్ల వేయించిన శెనగపిండిని ఒక గిన్నెలో తీసుకొని నీళ్లు పోస్తూ, ఉండలు కట్టకుండా మరీ చిక్కగా కాకుండా, మరీ జారుడుగా కాకుండా కలుపుకోవాలి. ఆపై దీన్ని ఉడుకుతున్న కూరలో వేసి బాగా కలపాలి. శనగపిండి కూర టేస్ట్‌ను కూడా పెంచు తుంది. శనగ పిండి ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. టమాటాతో.. ఒక ప్యాన్‌లో కొద్దిగా నూనె వేసి కొన్ని ఉల్లిపాయ ముక్కలు, వెల్లుల్లి రెబ్బల్ని దోరగా వేయించాలి. ఆపై ఒక బౌల్ టొమాటో ముక్కల్ని వేసి.. ఓసారి కలిపి మూత పెట్టి మగ్గనివ్వాలి. బాగా మగ్గిన తర్వాత వీటిని పూర్తిగా చల్లారనిచ్చి మిక్సీ పట్టుకుంటే.. రుచికరమైన టొమాటో ప్యూరీ సిద్ధం. ఇలా తయారుచేసిన ప్యూరీని ఏ కర్రీలోనైనా నేరుగా వాడేయచ్చు. ఇది కూరకు రిచ్ లుక్, గ్రేవీని కూడా తీసుకొస్తుంది.



# పిల్లలకి రాత్రిపూట జ్వరం రాకుండా ఉండేందుకు..





పిల్లలకి రాత్రిపూట జ్వరం రాకుండా ఉండేందుకు ఏం చేయాలంటే..


వాతావరణంలో మార్పులు రావడం వల్ల చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఈ టైమ్‌లో పెద్దలకే కాదు పిల్లలకి కూడా సమస్యలు వస్తాయి. అందులో భాగంగా పిల్లలు జలుబు, జ్వరం వస్తుంటుంది. ముఖ్యంగా రాత్రుళ్ళు జ్వరం ఎక్కువగా వస్తుంది. దీనికి గల కారణాలు ఏంటో తెలుసుకుందాం.

కారణాలు.. సాధారణంగా పిల్లలకి రాత్రి పూట జ్వరం రావడానికి ఇన్ఫెక్షన్ కారణమవ్వొచ్చు. న్యుమోనియా, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా పిల్లలకి రాత్రి జ్వరం వస్తుంది. అదనంగా శ్వాసకోశ ఇన్ఫెక్సన్ కారణంగా పిల్లలకి జ్వరం వస్తుంది. నిపుణుల ప్రకారం, కొంతమంది పిల్లలకి రాత్రి జ్వరం వస్తే మరికొంతమందికి మధ్యాహ్నం రాత్రి కూడా ఫీవర్ ఉంటుంది. పిల్లలకి 2 నుండి 3 రోజుల పాటు ఎక్కువ జ్వరం ఉంటుంది. కొంతమంది పిల్లలకి రాత్రి, మధ్యాహ్నం జ్వరం వస్తుంది. ఈ సమయంలో ముక్కు కారటం, గొంతు నొప్పి, ఎరుపు, అసౌకర్యం, చిరాకు ఉంటుంది.





జీర్ణ సమస్యలు.. జీర్ణ కోశ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా జ్వరమొస్తుంది. అతిసారం వంటి సమస్యలు ఉంటే రాత్రి పూట జ్వరం వస్తుంది. చెవి ఇన్ఫెక్షన్స్.. చెవి ఇన్ఫెక్షన్ కారణంగా పిల్లలకి జ్వరం వస్తుంది. ఇన్ఫెక్షన్స్ పెరిగేకొద్దీ ఇమ్యూనిటీ తగ్గిపోతుంది. ఇది పిల్లల్లో జ్వరానికి కారణమవుతుంది. అందుకే రాత్రిపూట జ్వరం వస్తుంది. దంతాలు.. పిల్లలకి పళ్ళు వచ్చేటప్పుడు కూడా జ్వరమొస్తుంది. ఈ కాలంలో పిల్లల నిద్ర సమయం మారుతుంది. దీని కారణంగా రాత్రిపూట జ్వరం ఎక్కువగా నిద్ర వస్తుంది. ఇబ్బందిగా కూడా ఉంటుంది.పిల్లలకి 2 నుండి 3 రోజుల పాటు ఎక్కువ జ్వరం ఉంటుంది. కొంతమంది పిల్లలకి రాత్రి, మధ్యాహ్నం జ్వరం వస్తుంది. ఈ సమయంలో ముక్కు కారటం, గొంతు నొప్పి, ఎరుపు, అసౌకర్యం, చిరాకు ఉంటుంది.





ఎలా తగ్గించాలి.. పిల్లలని శుభ్రంగా ఉంచండి. వారికి కూడా క్లీన్‌గా ఉండడం నేర్పించండి. బయటి నుండి వచ్చాక చేతులు, కాళ్ళు కడగడం, భోజనం చేసే ముందు సబ్బుతో చేతుల కడుక్కోవడం ముఖ్యం.

పిల్లల వయసు ప్రకారం క్రమం తప్పకుండా టీకాలు వేయండి. దీనికోసం డాక్టర్‌ని కనుక్కోవచ్చు. దగ్గు, జలుబు, జ్వరం, మరేదైనా ఇన్ఫెక్షన్ ఉన్న పిల్లల దగ్గర్నుంచి దూరంగా ఉంచండి. పిల్లల గదిని ప్రశాంతంగా ఉంచండి. హ్యాపీగా నిద్రపోనివ్వండి. పిల్లల ఆహారంలో అవసరమైన మార్పులు చేయండి. పౌష్టికాహారాన్ని ఇవ్వండి. దీని వల్ల ఇన్ఫెక్షన్స్ దూరమవుతాయి. జ్వరం ఎక్కువ రోజులు వస్తే రెగ్యులర్‌గా చెక్ చేయండి.



# పరదా చాటున నడుము అందాలతో హైలైట్ అవుతున్న నభా నటేష్!

**చాలామంది** హీరోయిన్లు వెస్ట్రన్ డ్రెస్సుల్లో కంటే చీరలలో మరింత అందంగా కనిపిస్తారు. అలా చీర కట్టుకుంటే ఆ అందమే వేరు.. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మ కూడా చీర కట్టుకొని నడుము అందాలను హైలైట్ చేస్తూ కుర్రకారును మెస్మరైజ్ చేస్తోంది. మరి ఇంతకీ ఆ బ్యూటీ ఎవరు అంటే.. ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్.. కన్నడ సినిమాల ద్వారా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన నభా నటేష్..తెలుగులోకి 'నన్ను దోచుకుందువటే' అనే సినిమాతో అడుగుపెట్టింది. అయితే ఈ సినిమాలో హీరోయిన్ గా చేసినా అంత గుర్తింపు రాలేదు. కానీ పూరీ జగన్నాథ్ డైరెక్షన్లో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' మూవీతో నభా నటేష్ కి టాలీవుడ్ లో గుర్తింపు లభించింది. అలా నభా నటేష్ తెలుగులో ఇస్మార్ట్ బ్యూటీగా సెటిల్ అయిపోయింది.ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత వరుసగా తెలుగు సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. అయితే ఈ మధ్యకాలంలో ఈ హీరోయిన్ కి అవకాశాలు ఎక్కువ గా రావడం లేదు.దాంతో ఇండస్ట్రీలో బిజీ అయి చేతినిండా అవకాశాలు రావడం కోసం తన అందాలతో అటు ఫాలోవర్లని ఇటు దర్శక నిర్మాతలని ఆకట్టుకోవాలని చూస్తోంది. అందులో భాగంగానే.. సాంప్రదాయంగా చీర కట్టుకొని ఉన్న నభా నటేష్ ఈ చీరలో కూడా తన అందాలను ఒలకబోస్తూ చూసేవారికి చెమటలు పట్టిస్తోంది. నభా నటేష్ అందాలను అలా చీరలో చూసిన వాళ్లు పలు రకాల కామెంట్స్ పెడుతున్నారు.వింటేజ్ లుక్ లో పేస్టల్ గ్రీన్ కలర్ శారీ , క్రీం కలర్ బ్లౌజ్ వేసుకొని తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసింది. ఈ వింటేజ్ లుక్ లో నభా నటేష్ అదిరిపోతోంది. అంతేకాదు వింటేజ్ శారీ కి తగ్గట్టుగానే తన కట్టుబొట్టు ఉండడంతో చాలామంది ఫాలోవర్స్ సీనియర్ హీరోయిన్ల మాదిరి అద్భుతంగా ఉన్నావు అంటూ కామెంట్లు పెడుతున్నారు.

ఈ హీరోయిన్ సినిమాల విషయానికి వస్తే..తెలుగులో సుధీర్ బాబు హీరోగా నటించిన నన్ను దోచుకుందువటే అనే సినిమాతో ఎంట్రీ ఇచ్చి.. రవిబాబు డైరెక్షన్లో వచ్చిన అదుగో, పూరి జగన్నాథ్ డైరెక్షన్లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్, రవితేజతో డిస్కో రాజా, సాయి దుర్గ తేజ్ తో సోలో బతుకే సో బెటర్ వంటి సినిమాల్లో నటించింది.నభా నటేష్ నుండి రాబోయే సినిమాల విషయానికి వస్తే.. హీరో నిఖిల్ తో కలిసి స్వయంభు అనే పాన్ ఇండియా మూవీతో పాటు నటుడు విరాట్ కర్ణతో నాగబంధం అనే సినిమాలో నటిస్తోంది. ఈ రెండు సినిమాలు కూడా తోనే





# గ్రీస్‌లో రెబల్ స్టార్ ప్రభాస్...

**రెబల్** స్టార్ ప్రభాస్ చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం ద రాజాసాబ్ మూవీ కోసం గ్రీస్ లో చిత్రీకరిస్తున్న పాటలో పాల్గొంటున్నాడు ప్రభాస్. తాజాగా ప్రభాస్ సుకుమార్ తో కూడా సినిమా చేయబోతున్నాడనే వార్తలు ఫిల్మ్ నగర్ లో చక్కర్లు కొడుతున్నాయి.రెబల్ స్టార్ ప్రభాస్ 'ద రాజాసాబ్'గా పొంగల్ బరిలో దూకడానికి సిద్ధమవుతున్నారు. ఫ్యాన్స్ అందరూ 'ద రాజాసాబ్' కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గ్రీస్ లో ఈ సినిమా పాటల చిత్రీకరణ సాగుతోంది. ఓ పాటలోని ప్రభాస్ లుక్ లీకయింది. రెబల్ స్టార్ ను ఆ లుక్ లో చూసిన ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు.ప్రస్తుతం ప్రభాస్ చేతినిండా సినిమాలున్నాయి. ఏ సినిమా ఎప్పుడు వచ్చినా చూడటానికి ఫ్యాన్స్ సిద్ధంగా ఉన్నారు.. ఎందుకంటే ఈ యేడాది ప్రభాస్ నటించిన ఒక్క సినిమా కూడా జనం ముందుకు రాలేదు. ఈ నెల 31న 'బాహుబలి ది ఎపిక్' మరో మారు ప్రేక్షకులను పలకరించనున్నారు ప్రభాస్. ఆ సినిమా ఎటూ చూసిందే – కానీ, రెండు భాగాలు కలిపి ఒకే పార్ట్ గా 'బాహుబలి ది ఎపిక్' సందడి చేయనుంది. అదలా ఉంచితే ప్రభాస్ రాబోయే సినిమా 'ద రాజాసాబ్' కోసం గ్రీస్ లో పాటల చిత్రీకరణ సాగుతోంది. ఓ పాటలో రెడ్ కలర్ షర్ట్ వేసుకొని కళ్ళజోడు పెట్టుకొని ప్రభాస్ హ్యాండ్సమ్ గా కనిపిస్తున్నారు. ఆ పాటలో ప్రభాస్ లుక్ ను కావాలని లీక్ చేశారో, లేక ఎవరైనా క్లిక్ చేసి నెట్టింట పెట్టారో తెలియదు కానీ, ఆ లుక్ చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.

'ద రాజాసాబ్' కాగానే ప్రభాస్ రెండు చిత్రాల షూటింగ్స్ లో పాలు పంచుకుంటారని తెలుస్తోంది. సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించే 'స్పిరిట్'లోనూ, తరువాత ప్రశాంత్ వర్మ రూపొందించే 'బ్రహ్మరాక్షస్'లోనూ ప్రభాస్ పాలు పంచుకుంటారని సమాచారం.

ఈ రెండు సినిమాలే కాకుండా 'కల్కి పార్ట్ 2' కూడా ప్రభాస్ నటించనున్నారు. అలాగే హను రాఘవపూడి మూవీ 'ఫౌజీ'లోనూ ప్రభాస్ నటించాల్సి ఉంది. 'సలార్ -2' కూడా ప్రభాస్ పూర్తి చేయాలి.

# జక్కన్న పుట్టిన రోజు మరో అద్భుతం త్వరలోనే అంటూ మహేశ్ విషెస్



టాలీవుడ్‌కు ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన దర్శకుడు.. ఆర్ఆర్ఆర్‌తో తెలుగు చలనచిత్ర పరిశ్రమను అంతర్జాతీయంగా అందలం ఎక్కించిన దర్శక ధీరుడు రాజమౌళి. అక్టోబర్10న జక్కన్న పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఒక స్పెషల్ ఫొటోతో విషెస్ చెప్పారు. రాజమౌళితో దిగిన ఫొటో పంచుకున్న మహేశ్.. 'ఇండస్ట్రీలో ఉన్న ఒకేఒక్క దర్శకధీరుడు రాజమౌళికి పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు తెరకెక్కించేవన్నీ అద్భుతాలే. మీ నుంచి మరో అద్భుతం త్వరలోనే రానుంది' అని రాసుకొచ్చారు. అందులో మహేశ్ ఎస్ఆర్ఎంబి29 లుక్‌లో ఉండడంతో ఈ ఫొటో వైరల్ అవుతోంది. ప్రస్తుతం మహేశ్ – రాజమౌళిల కాంబినేషన్‌లో ఈ మూవీ తెరకెక్కుతోంది. భారీస్థాయిలో రానున్న ఈ ప్రాజెక్ట్‌కు 'వారణాసి' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. నవంబర్ 16న దీన్ని అధికారికంగా ప్రకటించనున్నట్లు సమాచారం. ఇందులో మహేశ్ సరసన

# రామ్..ఆంధ్రా కింగ్ మూవీ




టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, దర్శకుడు మహేష్ బాబు పి కాంబోలో తెరకెక్కుతున్న యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్రా కింగ్. ఇందులో కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తుండగా, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేశ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ సినిమాకి వివేక్ / మెర్విన్ సంగీతం అందిస్తుండగా. ఫస్ట్ ట్రాక్ నువ్వుంటే చాలే ప్రోమోస్ పాట పై చాలా బజ్ క్రియేట్ చేశాయి. మేకర్స్ లిరికల్ వీడియోను రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. ఇక ఈ సాంగ్ రిలీజ్ అయిన కొద్ది సేపటికే ట్రెండింగ్ అయింది కూడా. ఇటీవల ఈ మూవీని ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 28న రిలీజ్ చేయనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ 'మైత్రీ మూవీ మేకర్స్' అనౌన్స్ చేసింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేసింది.. ' ఈ ఏడాది మీ జీవితాన్ని బిగ్ స్క్రీన్‌పై తిరిగి చూడడానికి రెడీగా ఉండండి. ఆంధ్ర కింగ్ తాలూకా నవంబర్ 28న గ్రాండ్ రిలీజ్' అంటూ రాసుకొచ్చారు. అలాగే తాజాగా ఈ మూవీకి సంబంధించి మరో అప్ డేట్ వచ్చింది.. మేకర్స్ ఈ మూవీ టీజర్ రిలీజ్ వివరాలను వెల్లడించారు. అక్టోబర్ 12న విడుదల కాబోతున్న టీజర్‌లో రామ్, భాగ్యశ్రీ మధ్య ఉండే సీన్ సినిమాటిక్ థీమ్‌ను హైలైట్ చేసేలా ఉన్నయట. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు ప్రేక్షకుల్ని ఆకట్టుకోగా.. మరి టీజర్ ఎలాంటి బజ్




# 500 కోట్ల క్లబ్‌లో కాంతారా

రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' భారీ అంచనాల మధ్య దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మరో ఘనతను సొంతం చేసుకుంది. విడుదలైన 9 రోజుల్లోనే రూ.500 కోట్ల క్లబ్‌లో స్థానం సొంతం చేసుకుంది. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా సాధించిన వసూళ్లను తెలుపుతూ నిర్మాణసంస్థ తాజాగా పోస్టర్ విడుదల చేసింది. వరల్డ్ వైడ్‌గా రూ.509 కోట్లు సాధించినట్లు తెలిపింది. ఇప్పటికే పలు సినిమాల రికార్డులు తిరగరాసిన 'కాంతార 1'.. ఇప్పుడు 2025లో అత్యధిక వసూళ్లు సాధించిన రెండో సినిమాగా నిలిచింది. త్వరలోనే మొదటి స్థానంలోకి వెళ్లే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ ఏడాదిలో విడుదలైన 'ఛావా' రూ.600 కోట్లతో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల వరుసలో టాప్‌లో ఉంది. 'కాంతార 1' థియేటర్‌లలో హౌస్‌ఫుల్ బోర్డులతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. దీంతో ఈ రికార్డును మరికొన్ని రోజుల్లోనే బీట్ చేసి టాప్‌వన్‌లో నిలిచే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సినిమా విజయం సాధించడంతో రిషబ్ వరుస ఇంటర్వ్యూలతో దీన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇండస్ట్రీలో ఎంతోమంది టాలెంటెడ్ దర్శకులు ఉన్నారు.



# వర్కింగ్ అవర్స్ కారణంగా భారీ ప్రాజెక్ట్‌లకు దూరం

దీపికపై ఆరోపణల నేపథ్యంలో సంచలన కామెంట్స్ కల్కి 2 నుంచి ఔట్ అయ్యాక దీపికా పదుకొణె ఏదో విషయంలో ఈ మధ్య వార్తల్లో ఉంటున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో చాలామంది హీరోలు 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారని అగ్ర కథానాయిక దీపికా పదుకొణె అన్నారు. వర్కింగ్ అవర్స్ కారణంగా ఆమె భారీ ప్రాజెక్ట్‌ల నుంచి వైదొలిగారని వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై ఎట్టకేలకు తాజాగా ఆమె స్పందించారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఒక ఆత్మాభిమానం ఉన్న నటిగా నన్ను ఇబ్బందిపెట్టే వాటిని అంగీకరించను. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో చాలామంది సూపర్‌స్టార్‌లు, అగ్ర హీరోలు ఎన్నోఏళ్లుగా 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారు. ఇదేం రహస్యం కాదు. కానీ, ఇన్నేళ్లలో ఈ విషయం ఎప్పుడూ వార్తల్లో నిలవలేదు. ఇప్పుడు వాళ్ల పేర్లు చెబితే మొత్తం విషయం తప్పుదోవ పడుతుంది. అందుకే వాళ్ల పేర్లు చెప్పాలనుకోవడం లేదు. కానీ, చాలామంది హీరోలు 8 గంటలే పని చేస్తారని అందరికీ తెలిసిన విషయమే. అంతేకాదు.. వారిలో చాలామంది సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే షూటింగ్‌లలో పాల్గొంటారు. వారాంతాల్లో పని చేయరని తెలిపారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,